



# శుభోదయం

ప్రతి అక్షరం..ప్రజా సమరం......

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి, సంపుటి : 01, సంచిక : 289, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 02- జనవరి - 2025


## సినిమా ఇండస్ట్రీపై చంద్రబాబు హాట్ కామెంట్స్



అమరావతి,: 2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మిగతా 2లో..

## కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. డీఏపీపై సబ్సిడీ పెంపు



ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది

నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,:** ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ 2025 సంవత్సరంలో తొలిసారి సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని నిర్ణయించింది. డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా మిగతా 2లో..

## అప్పట్లో పీవీ, ఆ తర్వాత గుజ్రాల్ కూడా మణిపూర్ లో పర్యటించలేదు..



కాంగ్రెస్ కు బీరేన్ సింగ్ కౌంటర్

మణిపూర్ పాపం మీదేనంటూ జైరాం రమేశ్ పై మండిపాటు


ప్రధాని మోదీ మణిపూర్ లో పర్యటించడం లేదంటూ కాంగ్రెస్ విమర్శలు

అసలు మణిపూర్ లో మంట పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమన్న సీఎం

1992లో అల్లర్లు మొదలయ్యాయని గుర్తుచేసిన బీరేన్ సింగ్ మిగతా 2లో..

# దావోస్ సదస్సుకు హాజరుకానున్న ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

- దావోస్ లో జనవరి 20 నుంచి వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు
- ఈ నెల 19న దావోస్ బయల్దేరనున్న చంద్రబాబు బృందం
- 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో దావోస్ లో ఏపీ బృందం ప్రదర్శన
- మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబు
- ఎన్టీఆర్ భవన్ లో మీడియాతో చిట్ చాట్
- అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని వ్యాఖ్యలు
- ప్రస్తుతం హైదరాబాద్ సినిమాలకు హబ్ గా ఉందని వెల్లడి



అమరావతి : స్విట్జర్లాండ్ లోని దావోస్ లో ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థిక వాణిజ్య సదస్సు నిర్వహిస్తుండడం తెలిసిందే. 2025లో జనవరి 20 నుంచి 24 వరకు దావోస్ సదస్సు జరగనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఆధ్వర్యంలో జరిగే ఐదు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా ఈ సదస్సులో పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అంతర్జాతీయ సంస్థలకు వివరించేందుకు దావోస్ వేదికను ఉపయోగించుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇందుకోసం 'షేపింగ్ ద ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్ తో ఏపీ బృందం దావోస్ లో ప్రదర్శన ఏర్పాటు చేయనుంది. దావోస్ పర్యటన కోసం చంద్రబాబు బృందం ఈ నెల 19న రాష్ట్రం నుంచి బయల్దేరనుంది. సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలోఅందబాటులో ఉన్న వనరులు, మిగతా 2లో..

# జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్...!



అమరావతి : వైసీపీ ఇప్పుడు నడిరోడ్డుపైకి చేరింది. నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిలబడింది. జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు. వైసీపీ ఇప్పుడు నడిరోడ్డుపైకి చేరింది. నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిలబడింది. జీరో నుంచి ప్రస్థానం ప్రారం భించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొన్నా ఆశ్చర్యం లేదు. పార్టీకి ఓటమి ఎదురు కావడం.. ఒక ఎత్తయితే.. దానికి మించిన స్థాయిలో నాయకులు జంప్ చేస్తుండడం మరో పెద్ద విషాదం. బోయీలు పోతే.. పల్లకీని మోసేవారు ఎవరుంటారు? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక్కరు కాదు.. మందలుగానే పోయారు. పోతున్నారు. ఈ పరిస్థితిని ఆపాలి. ఇదేసమయంలో పార్టీని పుంజుకునేలా చేయాలి. పార్టీ పరంగా అడుగులు బలంగా పడాలి. ఇది జరగకపో తే.. రాజకీయంగా.. వైసీపీ మరో కమ్యూనిస్టు పార్టీమాదిరిగానో..కాంగ్రెస్ పార్టీగానో మిగిలి పోతుంది. ఈ నేప థ్యంలో వైసీపీకి తక్షణ అవసరం.. వ్యూహకర్త. ఎన్నికలకు ముందు తర్వాత.. పరిణామాలను గమనిస్తే.. వ్యూహకర్త ఉన్నప్పటికీ... ఆ పరిస్థితి వేరుగా సాగింది. ఎవరికి వారు మేనేజ్ చేయడం.. పార్టీప రంగా అతిగా ఊహించుకోవడం వంటివి.. వైసీపీకి మైనస్ అయ్యాయి. ఇప్పుడు కావాల్సింది.. అలాంటి వ్యక్తులు.. వ్యూహకర్తలు కాదు. పక్కాగా పార్టీని నడిపించేవారు కావాలి. మిగతా 2లో..

## అదానీకి షాక్ ఇచ్చిన స్టాలిన్ సర్కారు



స్మార్ట్ మీటర్ టెండర్లు రద్దు చేసిన తమిళనాడు

త్వరలో మరోమారు టెండర్లకు ఆహ్వానం

ధర ఆమోదయోగ్యంగా లేదన్న పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్ప్

**న్యూఢిల్లీ,:** ప్రముఖ వ్యాపారవేత్త అదానీకి తమిళనాడు ప్రభుత్వం షాకిచ్చింది. ఇప్పటికే ఖరారైన స్మార్ట్ మీటర్ల టెండర్ ను రద్దు చేసింది. అదానీ గ్రూప్ కోట్ చేసిన మిగతా 2లో..

# విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి

- ఈ నెల 20 నుంచి 24 వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు
- జనవరి 21 నుంచి మూడు రోజుల పాటు దావోస్ సదస్సులో పాల్గొననున్న సీఎం రేవంత్ రెడ్డి
- 15 నుంచి 19 వరకూ ఆస్ట్రేలియాలో సీఎం బృందం పర్యటన
- 19,20 తేదీల్లో సింగపూర్‌లో పారిశ్రామికవేత్తలతో సీఎం భేటీ



**సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం.**

**హైదరాబాద్, :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈ నెల 20 నుంచి 24 వరకు 5 రోజుల పాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈ నేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు ఆ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధంచేసినట్లు తెలుస్తోంది. మిగతా 2లో..

## బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం అమలు చేయలేదు



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బీసీలకు కామారెడ్డి

## కోట్ల విలువైన నకిలీ మందుల పట్టివేత

హైదరాబాద్:రాజధాని హైదరాబాద్ శివార్లలో జనవరి1 భారీగా నకిలీ మందులను డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. మిగతా 2లో..



## ఫార్ములా ఈ రేస్ కేసుపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్, జనవరి 1: ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని.. తనకు న్యాయస్థానాలపై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. "పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు" అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. మిగతా 2లో..

## ప్రకాశం జిల్లా ఎస్పీకి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లేఖ



రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు

నాడు రఘురామ గుండెలపై కూర్చుని హింసించిన వ్యక్తి

ఆ వ్యక్తిని తులసిబాబుగా గుర్తించిన పోలీసులు

తులసిబాబుకు నోటీసులు పంపిన ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్

విచారణ సమయంలో తాను వచ్చి తులసిబాబును గుర్తిస్తానన్న రఘురామ

అమరావతి : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసిబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు.

## కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్న సీఎం చంద్రబాబు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. తర్వాత అక్కడినుంచి టీడీపీ కేంద్ర కార్యాలయానికి వెళతారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను కలుస్తారు.



అయితే భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో సంతాప దినాలు కొనసాగుతున్న నేపథ్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలకు తెలిపేందుకు బోకేలు, శాలువాలు తేవద్దని చంద్రబాబు నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు కూడా వద్దని పార్టీ నేతలకు చెప్పారు. కాగా కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని సీఎం చంద్రబాబు అన్నారు. మంగళవారం రాత్రి ఆయన ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

# డీఏపీపై సబ్సిడీ పెంపు

మొదటి పేజి తరువాయి

ఇకపై ఒక 50 కిలోల డీఏపీ బస్తా రూ.1350 కే లభ్యం కానుంది. కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది రైతులకు లబ్ధి చూకూరనుంది. అదేవిధంగా 'ఫండ్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ'కి కేంద్రం రూ.800 కోట్ల నిధిని ఏర్పాటు చేసింది. అంతేగాక పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న పలు ముఖ్యమైన ప్రాజెక్టులపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ అందించేందుకు ఓ ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయాలని కూడా సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది.

## అప్పట్లో పీవీ, ఆ తర్వాత గుజ్రాల్ కూడా

# మణిపూర్ లో పర్యటించలేదు..

**న్యూఢిల్లీ,:** మణిపూర్ రగిలిపోతున్నా, వందలాది మంది జనం ప్రాణాలు కోల్పోతున్నా ప్రధాని నరేంద్ర మోదీ ఆ రాష్ట్రంలో పర్యటించకపోవడం దుర్మార్గమని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఓవైపు మణిపూర్ వాసులు సాయం కోసం ఆర్తనాదాలు చేస్తుంటే మోదీ మాత్రం విదేశీ పర్యటనలకు వెళుతున్నాడని మండిపడింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎలా ఆపాలో తర్వాత ఆలోచించవచ్చు కానీ ముందు మణిపూర్ మంటలను చల్లార్చాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై ప్రధాని మోదీ కానీ బీజేపీ నేతలు కానీ పెద్దగా స్పందించలేదు. తాజాగా మణిపూర్ సీఎం బీరేన్ సింగ్ కాంగ్రెస్ ఆరోపణలపై స్పందించారు. జైరామ్ రమేశ్ ట్వీట్ ను రీట్వీట్ చేస్తూ సుదీర్ఘ పోస్టు పెట్టారు. అసలు మణిపూర్ లో మంటలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, 1992లో మణిపూర్ లో అల్లర్లు మొదలయ్యాయని ఆరోపించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పట్లో కేంద్ర హోంమంత్రిగా ఉన్న చిదంబరం మయన్మార్ తో, మయన్మార్ మిలిటెంట్లతో కుదుర్చుకున్న ఒప్పందంతో మణిపూర్ లో అల్లర్లకు బీజం పడిందని చెప్పారు. 1992-97 మధ్య కాలంలో మణిపూర్ లోని నాగా, కుకీ తెగల మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయని ఆరోపించారు. బర్మా శరణార్థులకు మణిపూర్ లో పదేపదే ఆశ్రయం కల్పించడం, ఇందుకోసం ఒప్పందం చేసుకోవడమే ప్రస్తుత సమస్యకు నాంది పలికిందని అన్నారు. 1992-93 కాలంలో మణిపూర్ లో అల్లర్లు, తీవ్ర రక్తపాతం జరిగిందని గుర్తుచేశారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న కాంగ్రెస్ నేత పీవీ నరసింహారావు మణిపూర్ లో పర్యటించారా.. ఎందుకు పర్యటించలేదని కాంగ్రెస్ నేతలను బీరేన్ సింగ్ నిలదీశారు. ఆ తర్వాత కూడా 1997- 98 మధ్య కాలంలో కుకీలు, పైతీల మధ్య గొడవలు జరిగి రాష్ట్రంలో 350 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. అప్పుడు ప్రధానిగా ఉన్న ఐకే గుజ్రాల్ మణిపూర్ లో పర్యటించారా..? రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారా? అని ప్రశ్నించారు. మణిపూర్ లో పరిస్థితులను చక్కదిద్దడం ఎలా, అందుకు ఏంచేయాలనే విషయంపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని రాజకీయం చేస్తోందని బీరేన్ సింగ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తీరు అత్యంత విచారకరమని విమర్శలు గుప్పించారు.

## అదానీకి షాక్ ఇచ్చిన స్టాలిన్ సర్కారు

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే ఖరారైన స్మార్ట్ మీటర్ల టెండర్ ను రద్దు చేసింది. అదానీ గ్రూప్ కోట్ చేసిన ధర చాలా ఎక్కువని, ఆ ధర ఆమోదయోగ్యం కాదని తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ పేర్కొంది. ఈ కారణంగా పాత టెండర్లు రద్దు చేసి త్వరలో మరోమారు టెండర్లు ఆహ్వానిస్తామని వివరించింది. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు స్టాలిన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఓన్, ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ పద్ధతిలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ (టాన్‌జెడ్ కో) నిర్ణయించింది. ఇందుకోసం ప్యాకేజీ 1 లో భాగంగా 82 లక్షల స్మార్ట్ మీటర్ల కొనుగోలుకు గ్లోబల్ టెండర్లు పిలిచింది. అందరికంటే తక్కువ ధరకు కోట్ చేసిన అదానీ కంపెనీకి ఈ టెండర్ దక్కింది. అయితే, అదానీ కంపెనీ ఆఫర్ చేసిన ధర (మిగతా కంపెనీల ధరతో పోలిస్తే తక్కువే) చాలా ఎక్కువని టాన్ జెడ్ కో తెలిపింది. దీంతో ఈ టెండర్ ను రద్దు చేస్తున్నట్లు స్టాలిన్ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# విదేశీ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందు ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

## బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని

# సీఎం అమలు చేయలేదు

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ..అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కవిత పిలుపునిచ్చారు. కాగా, కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ పేర్కొన్నారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవుతాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్ధతు ప్రకటిస్తున్నామ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల విలువైన నకిలీ మందుల పట్టివేత

హైదరాబాద్:రాజధాని హైదరాబాద్ శివార్లలో జనవరి1 భారీగా నకిలీ మందులను డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు గుర్తించారు. ఏకంగా రూ.2 కోట్ల విలువైన మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మోంటెక్ ఎల్‌సీ ట్యాబ్లెట్లతో పాటు పలు మందులను సీజ్ చేశారు. హైదరాబాద్ శివార్లలోని జిన్నారంలో మందుల తయారీ ఫ్యాక్టరీ పెట్టి నకిలీ మందులను తయారు చేస్తున్నట్లు ప్రాథమికంగా తేలింది. ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో నకిలీ మెడిసిన్‌లతో పాటు కాలం చెల్లిన మందులపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. మనుషుల ప్రాణాలకు ముప్పుతెచ్చే ఈ మందులను డ్రగ్ కంట్రోల్ అధికారులు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకుని బాధ్యులపై కేసులు పెడుతున్నారు.

## ఓటర్ కార్డు ఓటుకు గ్యారంటీ కాదు.. ఢిల్లీ ఈసీ వ్యాఖ్య

ఓటర్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటేసే హక్కు ఉన్నట్లు కాదని ఢిల్లీ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ఓటర్ల జాబితాను అప్ డేట్ చేస్తున్నారు. జనవరి 1 తో పద్దెనిమిదేళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. యువతలో అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు, ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అర్హులను ఓటర్ జాబితాలో చేర్చడంతో పాటు అనర్హులు, మరణించిన వారి పేర్లను తొలగిస్తున్నారు. ఇందులో భాగంగా గతేడాది ఆగస్టులో బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటి సర్వే నిర్వహించారని సీఈసీ వెల్లడించారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి, కొత్త ఓటర్ల పేర్లను చేర్చి మొత్తంగా సవరించిన ఓటర్ల జాబితాను ఈ నెల 6న విడుదల చేయనున్నట్లు ఢిల్లీ సీఈసీ ఆఫీసు ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే తప్పుడు పత్రాలతో ఓటర్ ఐడీ పొందిన ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసినట్లు వివరించింది. ఒకటి కంటే ఎక్కువ ఐడీ కార్డులు కలిగి ఉండడం కూడా శిక్షార్హమైన నేరమని పేర్కొంది. ఓటర్ కార్డు ఉందంటే ఓటేసేందుకు గ్యారంటీ కాదని తెలిపింది.

# ఫార్ములా ఈ రేస్ కేసుపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు





మొదటి పేజి తరువాయి

"పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు" అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు. జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. " నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

కేటీఆర్ పిలుపు..

కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు.

రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం...

బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దావోస్ సదస్సుకు హాజరుకానున్న

## ఏపీ సీఎం చంద్రబాబు, నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి

సీఎం వెంట పరిశ్రమలు, ఏపీ ఆర్థికాభివృద్ధి బోర్డు అధికారులు కూడా దావోస్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ సదస్సులో పాల్గొనే దిగ్గజ పారిశ్రామిక సంస్థలకు ఏపీలోఅందబాటులో ఉన్న వనరులు, పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ వివరించనున్నారు. ఏపీలో టెక్నికల్ అడ్మినిస్ట్రేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ తదితర అంశాలపై వివరించారు. రాష్ట్రంలో స్మార్ట్ సిటీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు.

అమరావతి నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఏపీలోనే!: సీఎం చంద్రబాబు

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సినిమా రంగంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సినీ రంగానికి హైదరాబాద్ నగరం హబ్ గా మారిందని అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం కల్పించిన అవకాశాల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. కొంతకాలంగా సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగిందని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం పూర్తయితే సినిమాలన్నీ ఇక ఏపీలోనే అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు.

## ప్రకాశం జిల్లా ఎస్పీకి

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు లేఖ

అమరావతి : ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ దర్యాప్తు అధికారిగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కామేపల్లి తులసిబాబు అనే వ్యక్తికి పోలీసులు నోటీసులు పంపారు. విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ క్రమంలో, రఘురామకృష్ణరాజు నేడు ఎస్పీ దామోదర్ కు లేఖ రాశారు. విచారణ సమయంలో తులసిబాబును గుర్తించేందుకు తాను హాజరవుతానని రఘురామ తన లేఖలో పేర్కొన్నారు.

తులసిబాబు ఎవరంటే...

గత ప్రభుత్వ హయాంలో, రఘురామను రాజద్రోహం నేరం కింద అరెస్ట్ చేసి, చిత్రహింసలు పెట్టడం సంచలనం సృష్టించింది. సీఐడీ కార్యాలయంలో ముసుగు వేసుకుని వచ్చిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేశారు. రఘురామ గుండెలపై కూర్చున్నది బయటి వ్యక్తి అని, అతడిని తులసిబాబు అనే వ్యక్తిగా గుర్తించిన పోలీసులు అతడికి నోటీసులు పంపారు. తులసిబాబుది గుడివాడ అని తెలుస్తోంది. అరెస్ట్ చేసేనాటికి రఘురామ గుండెకు స్టెంట్ వేసి ఉన్నారు. దాంతో, తన గుండెలపై ఓ వ్యక్తి కూర్చోవడంతో బాధతో విలవిల్లాడిపోయానని రఘురామ పలు సందర్భాల్లో చెప్పారు. తులసిబాబు... ఈ కేసులో నిందితుడిగా ఉన్న రిటైర్డ్ సీఐడీ అదనపు ఎస్పీ విజయపాల్ కు సన్నిహితుడిగా భావిస్తున్నారు. ఇటీవల పోలీసులు విజయపాల్ ను అరెస్ట్ చేసి విచారించారు. విచారణ సమయంలో విజయలపాల్ ఇచ్చిన సమాచారం ఆధారంగానే తులసిబాబుకు నోటీసులు పంపినట్టు తెలుస్తోంది.

## జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్.. !

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కావాల్సింది.. అలాంటి వ్యక్తులు.. వ్యూహకర్తలు కాదు. పక్కాగా పార్టీని నడిపించేవారు కావాలి. జీరో బేస్డ్ పాలిటిక్స్ దిశగా జగన్ అడుగులు వేయాలనిభావిస్తున్నట్టు తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అంటే .. ఒకరకంగా 2012 నాటి పరిస్థితిని ఆయన ఊహించుకుంటున్నారు. ఆయన చుట్టూ ఇంత పెద్ద కోటరీ లేదు. ఉన్నది పట్టుమని పది నుంచి 50 లోపు నాయకులే. వీరితోనే ఆయన ప్రస్థానం ప్రారంభించారు. ఇప్పుడు కూడా ఇదే పంథాను జగన్ ఎంచుకుంటున్నారు. అయితే.. అప్పటికి ఇప్పటికీ తేడా ఉంది. అసలుపాలన చేయని జగన్ వైపు జనం చూశారు. కానీ.. ఇప్పు డు ఐదేళ్ల పాలన చవిచూశారు. కాబట్టి.. ఆ పాలనలోని లోపాలను సరిచేసుకునే దిశగా జగన్ అడుగులు వేస్తే.. పుంజుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ.. ఒక్క విషయం మాత్రం జగన్ గుర్తు పెట్టుకోవాలి. ఒక్కసారి అధికారం అంటూ దక్కితే.. దానిని ఎన్ని వ్యయ ప్రసాలకు ఓర్చుకునైనా.. నిలబెట్టుకునే మంత్రాంగం ఉండాలి. ఇది ప్రధానంగా రాజకీయాల్లో ఉన్న ఫార్ములా. ప్రధాని మోడీని చూస్తే.. ఇది ఖచ్చితంగా మనకు గోచరిస్తుంది. అలా చేయకపోతే.. జగన్ ఎప్పటికీ కోలుకోలేరనడంలో సందేహం లేదు.

## హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్..

## మేడ్చల్, శామీర్‌పేట్‌కు మెట్రో పొడిగింపు



హైదరాబాద్: నగర నార్త్ సిటీ వాసులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. మేడ్చల్, శామీర్‌పేట్‌లకు మెట్రో పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డీపీఆర్ సిద్ధం చేయాలని హెచ్ఎంఆర్ఎల్ అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్యారడైజ్ నుంచి మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు 23 కిలోమీటర్ల కారిడార్.. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. డీపీఆర్ తయారీని మూడు నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం తెలిపారని మెట్రో ఎండీ మీడియాకు వెల్లడించారు. డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోనున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



మంగళవారం రాత్రి ఆయన ఎక్స్ వేదికగా తెలుగు ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. '2025లో మీకు ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నా. 2024లో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది. కేవలం ఆరు నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను ఆవిష్కృతం చేశాం. స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ, అటు ప్రజా సంక్షేమాన్ని, ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరి సహకారంతో చేసి చూపిస్తాం. మీ అందరికీ మరోసారి హ్యాపీ న్యూ ఇయర్ 2025' అని పేర్కొన్నారు. ఇప్పటికే చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా చంద్రబాబు ప్రస్తావించారు.

బొకేలు, కేక్‌లు తేవొద్దు...

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలవటానికి వచ్చే వారెవరూ బొకేలు, పూలదండలు, కేక్‌లు, స్వీట్లు తేవొద్దని పార్టీ కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు కోరారు. వాటిని పార్టీ కేంద్ర కార్యాలయంలోకి అనుమతించరని చెప్పారు. వాటికి అయ్యే ఖర్చుతో మొక్కలు నాటడం, పేదలకు భోజన సదుపాయం కల్పించడం, విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల వంటి బహుమతులివ్వడం ద్వారా సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.

మంత్రి నిమ్మల రామానాయుడు..

అలాగే కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతాయి. తమ అభిమాన నాయుకుడికి న్యూ ఇయర్ విషెస్ తెలిపేందుకు కార్యకర్తలు, అభిమానులు పార్టీ ఆఫీసులకు, నేతల నివాసాలకు వెళ్తుంటారు. తమ ప్రియతమ నేతలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపి బొకేలు అందజేస్తుంటారు. అయితే ఏపీకి చెందిన ఓ మంత్రి మాత్రం నూతన సంవత్సరానికి దూరంగా ఉండాలని నిర్ణయించారు. ఎవరూ రావొద్దని.. ఆ ఖర్చును పేదలకు సహాయం చేయడంలో ఉపయోగించాలని ఆదేశించారు. ఆయన ఎవరో కాదు మంత్రి నిమ్మల రామానాయుడు . ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నిమ్మల నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచే ఈ ఆనవాయితీ నిమ్మల పాటిస్తున్నారు. తొలిసారి మంత్రి అయ్యాక నూతన సంవత్సర సంబరాలు ఘనంగా చేయాలని ప్లాన్ చేసిన అభిమానులకు, కార్యకర్తలకు.. ఆనవాయితీ తప్పొద్దని మంత్రి చెప్పారు. కేకులు, బొకేలు, దండలు తీసుకురావద్దని.. ఆ ఖర్చును పేదవారికి సాయం చేయడంలోనే తనకు నిజమైన సంతృప్తి, ఆనందం ఉంటుందని వెల్లడించారు.

# సినిమా ఇండస్ట్రీపై చంద్రబాబు హాట్ కామెంట్స్




అమరావతి,: 2024 చాలా హిస్టారికల్ ఇయర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. తాము అధికారంలోకి రాకముందు ప్రజలకు బాగా ఇబ్బంది కలిగిందని.. దీంతో జనం నచ్చిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. ఇప్పుడు ఆరు నెలల్లో జనానికి ఒక హోప్ వచ్చిందన్నారు. తనకు నాలుగవ సారి సీఎం అయ్యాక కొత్త అనుభవం ఎదురైందన్నారు. ఎందుకంటే లోతుకు వెళ్ళే కొద్దీ ఇంకా లోతు తెలుస్తుందని తెలిపారు. అధికారులు అందరికీ చాలా వింత అనుభవాలు కలిగాయన్నారు. చాలామందిని లోతుగా ముంచేశారని విమర్శించారు. వ్యవస్థల విధ్వంసం జరిగాయన్నారు. ఫైనాన్స్ కమిషన్ డబ్బులు అన్ని డ్రా చేశారన్నారు. "అమరావతికి చిక్కుముడులు వేశాడు జగన్.. నేను వాటిని విప్పదీసి ట్రాక్‌లో పెట్టాను. పోలవరాన్ని కూడా ట్రాక్‌లోకి తీసుకువచ్చాను. ఇపుడిప్పుడే ట్రాక్‌లో పెడుతున్నాను. అమరావతికి డబ్బులు తీసుకువచ్చాను. పోలవరంను కూడా త్వరలో నిర్మాణం ప్రారంభిస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

సినిమాలపై...

అలాగే ఇటీవల తెలుగు చిత్ర పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులపై, సినిమాలపై మీడియా ప్రతినిధులు పలు ప్రశ్నలు అడుగగా సీఎం ఈ విధంగా సమాధానం ఇచ్చారు. సినిమాలకు సంబంధించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమాకు హైదరాబాద్ ఇప్పుడు హబ్‌గా మారిందని.. ఇప్పుడు ఓవర్సీస్ మార్కెట్ సినిమాకు బాగా పెరిగిందన్నారు. ఇప్పుడు దేని మీద ఫోకస్ చేయాలో దాని మీద చేయాలని.. మనకు ఇప్పుడు సినిమా గురించి అంత అవసరం లేదని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

షెల్టర్ కోసమే వారి రాక..

ఏ రాష్ట్రంలో కూడా 6 నెలల్లో ఇన్ని వేల కోట్లు పెట్టుబడులు రాలేదన్నారు. జగన్ సీపీఎస్ అమలు చేయలేదని, తనకు తెలియక హామీ ఇచ్చాను అని చెప్పారని విమర్శించారు. మద్య నిషేధం వంటి పలు హామీలు అమలు చేయలేదన్నారు. మొదటిసారి ఏపీ చీఫ్ సెక్రటరీగా బీసీకి ఇచ్చానన్నారు. "మా పార్టీ ప్రెసిడెంట్ బీసీ, కేంద్ర మంత్రి బీసీ ... నేను మాత్రమే ఇచ్చాను. సోషల్ రీ ఇంజనీరింగ్ నేను చేస్తున్నాను. చీఫ్ సెక్రటరీకి కాలిబర్, బీసీ రెండు విజయానందకు అర్హతలు. వైసీపీలో ఉన్నవారు షెల్టర్ తీసుకోవడానికి ఈ మూడు పార్టీల్లోకి వస్తున్నారు. దీనిపై మూడు పార్టీలలో చర్చ జరుగుతుంది. సంకీర్ణం ఉన్నప్పుడు ఇటువంటివి జరుగుతుంటాయి. అన్ని విషయాలు మాట్లాడుకుంటాం" అని తెలిపారు. పార్టీ సభ్యత్వం 94 లక్షలకు చేరిందని.. టీడీపీ కేడర్‌లో హోప్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. వాళ్ళ హోప్స్‌కు రీచ్ కావాలన్నారు. "గతంలో టీడీపీ నేతలను హతమార్చారు.. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలా వరకు సర్దుబాటు చేస్తున్నాను. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము... అందరి అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది... అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను... అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

శుభాకాంక్షల వెల్లువ

మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబును పలు శాఖల అధిపతులు, అనేక మంది అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ సీఎంను సీఎస్, డీజీపీ, ఇతర అధికారులు కలిసి న్యూఇయర్ విషెస్ తెలిపారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబును చూసేందుకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు.

సీఎంకు ఎన్జీవో, జేఏసీ నేతల వినతులు..

అలాగే సీఎంను ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, నూతన ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్, జేఏసీ సెక్రటరీ జనరల్ యూటీఎఫ్ కార్యదర్శి ప్రసాద్, ఎన్జీవో నేతలు కలిశారు. ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు నాయకులు. అనంతరం పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవ్‌లు పెండింగ్ బకాయిలు, పీఆర్సీ కమిటీ నియామకం, 62 సంవత్సరాల పదవి విరమణ పెంపు, ఎమ్‌పీహెచ్ఏ తొలగింపు తదితర అంశాలపై ముఖ్యమంత్రికి వివరించి ఎన్జీవో, జేఏసీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

## వెల్లివిరిసిన ఆనందం.. ఉరకలేసిన ఉత్సాహం - దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు




రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ మంగళవారం రాత్రి మండల వాసులు బాణసంచా పేల్చి, రంగవల్లులు వేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. కొత్త సంవత్సరం అడుగిడే క్షణాలను నూతనోత్సాహంతో ఆస్వాదించారు. జనం పెద్ద ఎత్తున కేకులు,పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు కొనుగోలు చేశారు. పలుచోట్ల కేకులు కోసి ఆనందాన్ని



పంచుకున్నారు. వెల్లివిరిసిన ఆనందోత్సవాల నడుమ కొత్త ఏడాది 2025 కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సాదర స్వాగతం పలికారు. ఉల్లాసభరిత వాతావరణంలో ఉత్సాహం నింపే కార్యక్రమాలను తిలకిస్తూ నూతన సంవత్సర ఆగమనం కౌంట్ డౌన్ క్షణాలను మధురానుభూతిగా మలుచుకున్నారు. పసందైన విందులను ఆస్వాదిస్తూ స్వాగత నృత్యాలతో ఆనందతీరాలను చవిచూశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి రెంటచింతలలోని కానుక మాత దేవాలయం, లూథరన్ చర్చిలలో ప్రత్యేక క్రైస్తవ ఆరాధనలు నిర్వహించారు. నూతన ఏడాది ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ విచారణ గురువులు, పాస్టర్లు ప్రార్థనలు చేశారు.

## జనసైనికులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్న జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్





యాడికి జనవరి 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య న్యూ ఇయర్ వేడుకలను జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ ఉపాధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు మధు ఆచారి పెనుగొండ నాగభూషణం, వేల్పుల మల్లికార్జున, సోమ రాజేష్ ,వేల్పుల నాగరాజు, దాసరి అరవింద్, పెనుగొండ కిరణ్, సుధాకర్, నాగార్జున, కృష్ణ తదితరుల తరపున మండల ప్రజలకు అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంగమ నాయుడు కాలనీలో వెలసిన పంచముఖ ఆంజనేయస్వామి దర్శించుకుని ఈ నూతన సంవత్సరంలో రైతులు కార్మికులు మరియు అన్ని వర్గాల వారికి మంచి జరగాలని కోరుకున్నారు. అలాగే ఆలయ కమిటీ వారితో మాట్లాడుతూ గుడి అభివృద్ధికి మీరు ఎంతో కష్టపడడంతో గుడి ఎంతో అంగరంగ వైభవంగా నిర్మించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చింత గంగరాజు, ఉక్కిసల లక్ష్మీనారాయణ, రామయ్య ఆచారి, దాసరి నాగేంద్ర, శివ, గిరి తదితరులు పాల్గొనడం జరిగింది.

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ యాడికి మండల పర్యటన
### మండలంలోని పలు సమస్యల మీద వినతి పత్రం అందజేసిన టిడిపి నేతలు



యాడికి, జనవరి 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ యాడికి మండలంలో పర్యటించారు.మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పల సమస్యల మీద కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.యాడికి కాలువకు నీళ్లు వదలాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ల కొరత తీర్చాలని, రాయల చెరువు చెరువుకు నీళ్లు అందించాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. యాడికి కాలువకు నీరు వదలడం వల్ల వేసవిలో వచ్చే నీటి ఎద్దడిని తట్టుకొని బోరు బావుల కింద పంటను వేసుకున్న పంట చేతికి వస్తుందని, కాలువ పైన ఉన్న ప్రాజెక్టులలో నీరు పుష్కలంగా ఉన్నందువలన యాడికి మండలంలో నీటి కొరత అనేది ఉండదు అని ,సాగునీరు, తాగునీరుకు




చాలా అవసరం అని కలెక్టర్ కి తెలియజేశారు. కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ గుర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీటీసీ వేలూరు రంగయ్య, నరసింహ చౌదరి, తాంద్ర విక్రమ్,పామిశెట్టి గోపి, చలమారెడ్డి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్



డక్కిలి, మండలం రిపోర్టర్ వీసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): బుధవారం డి వడ్డిపల్లి సర్పంచ్ వేపమాను చెంచమ్మ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరూకు భగవంతుని ఆశీస్సులతో అందరూ బాగుండాలని అన్నారు అందుకుగాను బుధవారం పెద్దకోన లో వెలిసి ఉన్న శ్రీ ఆదిలక్ష్మి సమేత యోగా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దర్శనం చేసుకుని ఊర్లో ప్రజలందరూ బాగుండాలని ప్రత్యేక పూజలు చేశానని ఆమె చెప్పారు ఆమె వెంట చిన్న కుమారుడు రాములు ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఉన్నత విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : కదిరి రూరల్ సీఐ నాగేంద్ర




తనకల్లు, మండల రిపోర్టర్. రవీంద్ర. (శుభోదయం న్యూస్) : తనకల్లు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్, జన్మదినాన్ని పురస్కరించుకొని పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు గైడులు, మెటీరియల్ను కదిరి రూరల్ సీఐ నాగేంద్ర, చేతుల మీదుగా తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కదిరి రూరల్ సీఐ నాగేంద్ర మాట్లాడుతూ విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా ఉన్నత విద్యలతో రాణించాలని, సమాజంలో మహిళల



ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని, సూచించారు. పేదరికాన్ని జయించాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని,ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం విద్య కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేపడుతుందని, పేదలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కావడి ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ నేడు మేము ఎంతగానో అభిమానించే మా నాయకుడు కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్, జన్మదిన%వా% కాబట్టి కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న బాలికలకు గైడు, మరియు మెటీరియల్,ను పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, బాలికలు ప్రతి ఒక్కరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి షాహిదా,"స్తూర్బా బాలికల ఉపాధ్యాయినులు, తనకల్లు ఎస్సై గోపి, తెదేపా నాయకులు నాగేంద్రప్రసాద్, వార్డ్ మెంబర్ తిరుపల్లి ధము, సుంకర మురళీ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్మాన్, తెలుగు యువత జిల్లా కో ఆర్డినేటర్ ముద్దం శెట్టి శివ శంకర్, శంకర్ నాయుడు, సైక్ మొహమ్మద్, నాగురి వినీత్, షఫీ, జిట్టా నాగరాజు, మనోహర్, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, శంకర్ రెడ్డి,బీజేపీ నాయకులు నరేష్ , సురేష్, రమణ, విద్యార్థినిలు, పాల్గొన్నారు.

## తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గా శ్రీనివాసులు




తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) : తనకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి మెంబర్ గా తనకల్లు మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసులు ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల కన్వీనర్ రమణ , మరియు తనకల్లు మండలం ప్రధాన కార్యదర్శి నవీన్ కళ్యాణ్ మాట్లాడుతూ శ్రీనివాసులను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్గా ఎంపిక చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# ఘనంగా కందికుంట జన్మదిన వేడుకలు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్) :తనకల్లు మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో ఉండే తీరుపల్లి దామోదర్ వార్డు మెంబర్ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

## సోంపాలెం నాగభూషణ అధ్వర్యంలో ఘనంగా కందికుంట జన్మదిన వేడుకలు



తనకల్లు, మండల రిపోర్టర్ రవీంద్ర (శుభోదయం న్యూస్): కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ జన్మదిన వేడుకలను బుధవారం సోంపాల్యం నాగభూషణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలంలో బాలసముద్రం గ్రామం చంద్రబాబు నాయుడు కాలనీలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ గారి ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారు జన్మదిన వేడుకలు ఒకరోజు ముందే పింఛన్ల దారుల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న



వృద్ధులు మహిళలు వితంతువులు వికలాంగులు టిడిపి జనసేన నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మహాకూటమి ఏర్పాటు చేసిన తర్వాత ఈ ఐదు నెలలు కూడా ఒకరోజు ముందే పింఛన్లు అందించిన ఘనత మహాకూటమి ప్రభుత్వాన్నికి దక్కుతుంది అదేవిధంగా మా ప్రియతమ నాయకుడు కదిరి నియోజక గౌరవ శాసనసభ్యులు శ్రీ కందికుంట వెంకటప్రసాద్ అన్న గారి జన్మదిన కార్యక్రమాన్ని కూడా ఒకరోజు ముందే చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ సర్పంచ్ బుగిడా చంద్ర క్లస్టర్ ఇంచార్జ్ మల్లికార్జున జనసేన మండల కన్వీనర్ కెవి రమణ పెద్ద రెడ్డి తిమ్మరాజు రెడ్డి రాయల్ మస్తాన్ పంచాయతీ సెక్రెటరీ అంజి వీఆర్వో నజీర్ టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్ మహిళా పోలీస్ సర్వే సురేష్ గణేష్ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉప్పలపాటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):టిడిపి సీనియర్ నాయకులు, పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీ, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉప్పలపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, అధికారులు. ఈ సందర్భంగా ఉప్పలపాటి మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పసాని గణేష్ పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధితో పరుగులు పెట్టిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఈ నూతన సంవత్సరంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఇప్పటికే అభివృద్ధికి మారుపేరుగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పేరు మారు మ్రోగుతుందని, ఆరు నెలల కాలంలో కనిగిరి ప్రాంత అభివృద్ధికి ఎన్నో నిధులు, కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ప్రకాశం జిల్లాలోనే కార్పొరేట్ వైద్యశాలగా తయారు చేసిన ఘనత డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కి దక్కుతుందని బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మ కొండారెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ యారవ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యేల్చూరి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):టిడిపి సీనియర్ యువ నాయకులు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు. ఈ సందర్భంగా యారవ మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఫ్లెక్సీలు చించివేత



ఎర్రగొండపాలెం మండల్ రిపోర్టర్ నారాయణ (శుభోదయం న్యూస్): పట్టణంలోని జాతీయ రహదారి రోడ్డు డివైడర్ల పై ఏర్పా టు చేసినతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేతకు పాల్పడ్డారు , ........ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజక వర్గ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మార్కాపురం రోడ్డు కొత్తపల్లి స్టేజ్ మాజీమంత్రి సురేష్ క్యాంపు కార్యాలయం దగ్గర నుంచి ఫైర్ స్టేషన్ మలుపు వరకు ఆ పార్టీ కి చెందిన నాయకులు , కార్యాకర్తలు , వివిధహోధాలలో ఉన్న నేతలు కట్టిన ఫ్లెక్సీలను ఎవరో కావాలనే అధేపనిగా కక్ష కట్టి దాదాపుగా 30 కు పైగా చించి వేసారు , ఫ్లెక్సీలను చించిన దుండగులు సీసీ కెమెరాలు లేని ప్రాంతాలను ఎంచుకొని అర్ధరాత్రి చించి వేసీనట్లుగా తెలుస్తుంది . వీటిని ఉదయం గమనించిన ఎరిక్షన్ బాబు వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ........ఈ పిచ్చి పైశాశిక చేష్టాలను గమనించిన ప్రజలు ఇక్కడ తెలుగుదేశం పార్టీలో రెండు గ్రూపులు ఉన్నప్పటికి ఇది ముమ్మాటికి గ్రూపుల అధిపత్యం పనికాదని అదే పార్టీకి అదే గ్రూపులకు చెందిన వారిపనేనని చర్చించు కుంటున్నారు ......ప్రతిపక్షంగా వైసీపి పార్టీ వారు మాట్లాడుతూ ఇలాంటి దిక్కుమాలిన పనులకు మాపార్టీ వడిగట్టదని , అసలు ఇక్కడ ఒక తెలుగుదేశం పార్టీ ఉందనే ఆలోచన మాకులేదని కొట్టిపారేస్తున్నారు.

## షేక్ హాజీ గౌస్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):టిడిపి సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు, టిడిపి నాయకులు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## సిఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డివి



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన



పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, పామూరు మాజీ సర్పంచ్ , సూర్యచంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## యారవ, బొల్లాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మెంటా, డోలా





ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నర్సింహారావు లను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు, పామూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పువ్వాడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దేవరపు, మోరబోయిన



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మోపాడు సీనియర్ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి, మోపాడు రిజర్వాయర్ సూపర్ వైస్ చైర్మన్ మోరబోయిన నరసింహారావు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పువ్వాడి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన - బ్రహ్మ కుమారీ విశ్వవిద్యాలయం సభ్యులు



టంగుటూరు మండల రిపోర్టర్ - వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : నూతన సంవత్సరం సందర్భంగా టంగుటూరు వాణి నగర్ కేంద్రంగా గల బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కేంద్రం నిర్వాహకులు బ్రహ్మకుమార్ కేశవ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిని తూర్పు నాయుడుపాలెంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మకుమార్ కేశవ మాట్లాడుతూ సమాజంలోని అందరూ ఎల్లప్పుడూ ఆనందంగా ఆరోగ్యంగా సంపన్నులుగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారావు తదితరులు మంత్రి స్వామిని కలిసిన వారిలో ఉన్నారు.

## భారత రాజ్యాంగంపై దళితులపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలి

### సిర్పంగి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగంపై దళితులపై బిజెపి చేస్తున్న దాడులను తిప్పికొడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.బుధవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో రాజ్యాంగ రక్షణ దళితులపై దాడులను అరికట్టాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యాప్తంగా ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో దళితులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని మరొకవైపు భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజల ఆరాధ్యుడుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ ఒక రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగానికి విరుద్ధంగా రాజ్యసభలో మాట్లాడాడని దళితులపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ లు విషపూరితంగా వ్యవహరిస్తున్న పద్ధతి బయటపడిందన్నారు, లౌకిక ప్రజాస్వామ్య దేశంలో కులం మతం దేవుళ్ల పేరుతో బిజెపి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని దళితులు బీసీలు అర్థం చేసుకోవాలని రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు తిరగబడాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు.అదేవిధంగా దేశంలో అనేకమంది పేదలకు అనేక పోరాటాల ద్వారా సాధించుకుని ఉపాధిని కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు, వ్యవసాయ కూలీలకు సక్రమంగా పనులు కల్పించకుండా బడ్జెట్ కేటాయింపులు సరిపోయే విధంగా చేయకుండా కార్మికులను పనులకు దూరం చేసే కుట్రలను వ్యవసాయ కార్మికులు అర్థం చేసుకొని ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జరిగే పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,ఎస్ఎఫ్ఐ జిల్లాఉపాధ్యక్షుడువేముల నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు వేముల అమరేందర్, నాయకులు వేముల దావీద్,ఆనంద్,నరసింహ, నరేష్,కుమార్,ప్రవీణ్,ప్రశాంత్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మత్స్యగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వేకువ జామున స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శనాలు చేసుకున్నారు. కోనేరులో చేపలకు స్వామివారి మూడు నామాలు ఉండడంతో భక్తులు చేపలను ప్రత్యేకంగా తిలకించారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు అన్నీ ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి

### మహిళా ప్రతిభ పురస్కారం - 2025కు గోలివాడ చంద్రకళ ఎంపిక



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి,(శుభోదయం న్యూస్) : స్థానిక రామగుండం కార్పోరేషన్ ఎన్టీపీసీ పట్టణానికి చెందిన గోలివాడ చంద్రకళ గత 25 సంవత్సరాలుగా మహిళా సాధికారత, మహిళా ఆర్థికాభివృద్ధి, మహిళా అభ్యుదయం గురించి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ, శ్రీమతి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి మహిళా ప్రతిభ పురస్కారం అవార్డుకు ఎంపిక చేయడం జరిగినదని అవార్డుల కమిటీ చైర్ పర్సన్ బీ.మణి మంజరి తెలియజేయడం జరిగింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో శుక్రవారం, జనవరి 3 వ తేదీన రవీంద్రభారతి లో అందజేస్తారని తెలియజేశారు. కాగా సావిత్రి బాయి పూలే మహిళ రాష్ట్ర స్థాయి ప్రతిభ పురస్కారానికి ఎంపిక అయిన గోలివాడ చంద్రకళ కు స్థానిక మహిళలు కంది సుజాత, మేడగోని స్వప్న,మందల రమాదేవి, గాదం సరిత లక్ష్మి, బిల్లా శ్రీదేవి, సానికొమ్ము రమ, గోలివాడ సరిత, జనగామ రాజేశ్వరి, పిట్టల చంద్రకళ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

## ఇది మన హక్కు" సమాచార పత్రిక క్యాలెండర్ రామగుండం ఏసిపితో ఆవిష్కరణ



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): స్థానిక కోల్డ్ బెల్ట్ ప్రాంతంలో ఫ్లాష్ న్యూస్ తో ప్రజల్లోకి వార్తలు చేరువేస్తున్న "ఇది మన హక్కు" వాయిస్ ఆఫ్ కామన్ మ్యాన్ నూతన సంవత్సర క్యాలెండర్ రామగుండం ఏసిపి గారితో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఎడిటర్ వడ్లకొండ మహేందర్ గౌడ్, లీగల్ అడ్వైజర్ నాముతాబాద్ కిరణ్ జి, కర్రావుల బాలసాని చంద్రమౌళి గౌడ్ ,రామరాజు, బుర్రి వెంకటేష్, కోడి రామకృష్ణ,సట్టు శ్రీనివాస్,ఆవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇది మన హక్కుసమాచార పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం సకల జనుల అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ "ఇది మన హక్కు సమాచార పత్రిక" వ్యవస్థాపకులు వడ్లకొండ మహేందర్ గౌడ్,చైర్మన్ వెన్నెల ఈరోజు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలందరికీ నూతన సంవత్సర సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న సందర్భంగా అభినందిస్తూ చాలా రోజులుగా ఈ ప్రాంతంలో ఉన్న అప్డేట్స్ ను అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్నసమస్యలను, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పరిస్థితులను ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు తెలియజేస్తూ, పేదల పక్షాన ప్రజల పక్షాన నిలబడి ఈ యొక్క ఇది మన హక్కు సమాచార పత్రిక ద్వారా అందరికీ కూడా సహకార అందిస్తున్నటువంటి. వడ్లకొండ మహేందర్ గౌడ్ వెన్నెల గార్లను అభినందనలు తెలియజేస్తూ, రాబోయే కాలంలో కూడా ఇది మన హక్కు సమాచార పత్రిక మంచి భవిష్యత్తుతోని ముందుకు వెళ్లాలని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి, నిష్పక్షపాతంగా అందరికీ కూడా సేవలందించే విధంగా ఉపయోగపడాలని విశ్వసిస్తూన్న ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో, నారాయణదాసు మారుతి,నీరటి శ్రీనివాస్,శేలికలపల్లి శ్రీనివాస్,బుర్రి వెంకటేష్, కర్రవుల రామరాజు,బాలసాని చంద్రమౌళి గౌడ్, కోడి రామకృష్ణ, కోర్రి ఓదెలు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలుకై ఏమ్మెల్సీ కవితక్క ఆధ్వర్యంలో బీసీల మహాసభ




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంద్ర పార్క్ లో కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు పరచాలని స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకై బీసీ మహాసభ కల్వకుంట్ల కవితక్క గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బీసీ మహాసభ పోస్టర్ను రిలీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా పాలడుగుల కనకయ్య మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్ళినట్లయితే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాబట్టి బీసీలుగా మేము ఊరుకునేది లేదు బీసీలుగా మేము సమగ్ర కులగణన సర్వే ప్రకారం మేము 60% ఉన్నందున మేము స్థానిక సంస్థల్లో అన్యాయానికి గురవుతున్నందున మీరిచ్చినటువంటి హామీని అమలుపరచాలని బీసీ మహాసభ నిర్వహిస్తున్నాము తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుపరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగృతమై కాంగ్రెస్ పార్టీ పై బీసీలందరం ఏకమై బీసీ ల యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరిస్తూ ఈ మూడు తారీకు జరిగే హైదరాబాద్ లో ఇంద్ర పార్క్ వద్ద బీసీల మహాసభ జరిగే బీసీలంతా ఐక్యతగా బీసీ నాయకులు రావాలని కోరుకుంటూ బీసీల మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ బిసి నాయకులు పాలడుగుల కనకయ్య.

## రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ (ఐజీ)ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్(ఐజీ) ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లిన రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సింగరేణి బంగ్లాస్ ఏరియాలో ఉన్న పోలీస్ కమిషనర్ ను కలిసి పారిశ్రామిక ప్రాంతంలో కాసేపు శాంతి భద్రతల పరిస్థితుల గురించి ప్రస్తావించారు. కోల్ బెల్ట్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకునే చర్యల గురించి చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్పించేందుకు తగిన తగినంత కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. పార్టీ నాయకులు కార్పొరేటర్ ముస్తఫా, కాల్వ లింగ స్వామి, ఫక్రుద్దీన్, పాతపెల్లి రవికుమార్, యుగేందర్ తదితరులున్నారు.

## దామచర్ల జనార్దన్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సోమినేని రవీంద్ర



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేని కలసిన టీడీపీ యువ నాయకుడు సోమినేని రవీంద్ర. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసినారు. రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభిరుద్ది ఆశయా సాధకుడు విజన్ వున్నా నాయకుడు నారా చంద్రబాబునాయుడు సహకారం తో యువ నాయకుడు నారా లోకేష్ గారి సలహాలు తో ఒంగోలు అభిరుద్ది కోసం నిత్యం పాటుపడుతున్న మా అన్నా నిత్యం ప్రజలకు అందుబాటులో వున్నారు. తాను సమ్మిన దేవుని ఆశీస్సులు ముందుకి పోతూ ప్రజల దీవెనతో ముందుకు పోవాలని సోమినేని రవీంద్ర కోరారు.

## దేవునికి మహిమ కరంగా 2025 వ సంవత్సరపు మొదటి దినపు ప్రార్థన కూడిక





వేల్పుల చిన్న గురవయ్య, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ -(శుభోదయం న్యూస్ ): దేవుని యందు భయభక్తులు కలిగి జీవిస్తూ ఆయన ఆజ్ఞలను, కట్టడాలను అనుసరిస్తూ జీవించుటయే నిజమైన క్రైస్తవ్యం అని 30 వ వార్డు స్థానిక క్రీస్తు సంఘం పాస్టర్ వేల్పుల ఏసుదాసు అన్నారు. 2025 వ సంవత్సరము మొదటి దినమైన బుధవారం మాచర్ల పట్టణంలోని



30 వ వార్డుల గల క్రీస్తు సంఘ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరమును పురస్కరించుకొని ఆయన బోధ చేశారు ఆయన బైబిల్ గ్రంధంలోని విషయాలను తెలియపరుస్తూ పాత నిబంధన గ్రంథములో దేవుని ఆజ్ఞలను విడిచిపెట్టి దైవాజ్ఞను అనుసరించక లోక రీతిగా నడుచుకున్న ఇశ్రాయేలు ప్రజలను గూర్చి వారు దేవునికి వ్యతిరేకమైన కార్యాలు చేయుట వలన ఇజ్రాయిల్ ప్రజలను దేవుడు అన్యుల చేతికి అప్పగించి వారు దేవుని ఎరగని ప్రజల చేత అపజయం పొందారని దేవుని ఆజ్ఞలను అనుసరించకపోవుట ద్వారా అనేక సంవత్సరాలు బానిసలుగా జీవించి శత్రు రాజుల చేతిలో వేల సంఖ్యలో కూలిపోయారని బైబిల్ గ్రంధంలోని క్రొత్త నిబంధన పాత నిబంధన గ్రంథములలోని అనేక విషయాలు తెలియపరిచారు. దేవుని రాజ్యంలో నిరంతరము జీవించాలి అంటే భూమి మీద ఉన్నప్పుడే దేవుని ఘనపరిచి ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించే వారిగా ఉండాలని ఆయన బోధించారు. అంతకుముందు విశ్వాసులు %శ్రీ% మంగళవారం జరిగిన మిడ్ నైట్ ప్రార్థనా కూడికలో దేవుని ప్రార్థన ద్వారా,పాటల ద్వారా, వాక్య సందేశ కార్యక్రమం ద్వారా దేవుని నామాన్ని మహిమ పరిచారు 2024వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేకులు కట్ చేసి సంఘ సభ్యులు అందరూ కూడా ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ ఘనంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించి ఉన్నారు నూతన సంవత్సరపు మొదటి దినమును ముందుగా ప్రార్థనతో ప్రారంభించి దేవుని ఘనపరుచి ఆత్మీయ గీతంలు ఆలపించియున్నారు దైవజనుల ద్వారా వాక్యాన్ని ధ్యానించుకొని నూతన సంవత్సరపు క్యాలెండర్ ను సంఘ పెద్దలు వేల్పుల గురువయ్య, నాగినేని ఆదినారాయణ, కంభంపాటి చిన్నదానియేలు, వేల్పుల విజయ్, కంభంపాటి పెద్దదానియేలు, వేల్పుల బాబు, కంభంపాటి రమేష్, రావినూతల రవి. క్యాలెండర్ను ఆవిష్కరించి సంఘస్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు

### భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి



నియోజకవర్గానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గరిసె రవి, మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్, పోచంపల్లి నాయకులు పాక మల్లేశం, ఉప్పునూతల వెంకటేశం, ఏర్పుల శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 300 కోట్లతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం

### అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నా బీఆర్ఎస్ నేతలు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



ండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం పారిశ్రామిక ప్రాంతం, నియోజకవర్గాన్ని సుమారు 300 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామని శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారు అన్నారు.ఈ మేరకు గోదావరిఖనిలోని ఆయన క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని, అందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని అన్నారుఇప్పటికే 25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు 500 బోనస్ కూడాఇచ్చామన్నారు. ఇదంతా చేస్తూ ఉంటే సిగ్గు, మానం, బుద్ధి లేకుండా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు అనడం విడ్డూరంగా అనిపిస్తుందని అన్నారు.అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతోపనిచేస్తున్నామని అన్నారు. దావోసస్ కు వెళ్ళి కోట్ల నిధులుతీసుకువచ్చామన్నారువిద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు. కొత్త బిల్డింగ్ లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలకు కళ్ళు కనబడడం లేదని. చెవులు వినబడడం లేదాఅని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఆత్రుత పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ ప్రెస్ మీట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జేఈఈ,ఎన్ఈఈటి నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన:ఎంపీ రవిచంద్ర



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నదమ్ములతో కలిసి మెయిన్స్ పరీక్షలకు సంసిద్ధులవుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందజేశారు.వరంగల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన బాలబాలికలు ప్రభుత్వ కాలేజీల్లో చదువుతూ ఇంజనీరింగ్,మెడికల్ సీట్లు సాధించాలనే తపనతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు.ఈ నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వద్దిరాజు సోదరులు పంపిణీ చేశారు.ఎంపీ రవిచంద్ర తండ్రి నారాయణ 18వ వర్థంతి వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా తమ తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు మోహన్,వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు విద్యార్థులకు పుస్తకాలు అందజేసి బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు.ఈ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్న వనం మహేందర్,చందా మనోహర్ లను వద్దిరాజు సోదరులు అభినందించారు.

## తంగిరాల సౌమ్యని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రవాణా శాఖ సిబ్బంది



నందిగామ:(శుభోదయం న్యూస్ ): నూతన సంవత్సరం సందర్భంగా నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య ని కలిసి రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. పూర్ణిమ తన సిబ్బందితో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కూటమి నేతలు, కార్యకర్తలు మరియు వివిధ హొదాలలో ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## అభిమానులు - శ్రేయోభిలాషుల మధ్య "నూతన సంవత్సర వేడుక" జరుపుకున్న " మేడా"



రాజమండ్రి(శుభోదయం న్యూస్ ):రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో అభిమానులు , పార్టి సెక్యూలర్స్ , శ్రేణుల మధ్య మేడా శ్రీనివాస్ అత్యంత కోలా హలంగా నూతన సంవత్సర వేడుక జరుపుకున్నారు . జనాలు తండోప తండాలుగా ఉదయం నుండి, మధ్యాహ్నం వరకు మేడా శ్రీనివాస్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో వారి అభిమానాన్ని చాటుకున్నారు . మేడా ను కలిసిన పెద్దలు , తల్లులు, అక్క చెల్లిళ్లు నీకు అధికారం దక్కిన నాడే అంటరానితనం నిర్మూలింపబడి సమ సమానత్వం అమలు జరుగుతుందన్నారు.సంపద అన్ని వర్గాల ప్రజల దరికి చేరుతుందని ఉద్విఘ్న బరితంగా మేడా శ్రీనివాస్ ను ధీవించి ఆశీర్వదించారు . వేద బ్రాహ్మల ఆధ్వర్యంలో మేడా శ్రీనివాస్ కు వేదాఆశీస్సులు తో ధీవించారు. అనంతరం మేడా ను పూల బుకేలతోను, పూల దండలు తోను , దుసశాలువాలు తోను సత్కరినించి వారి అభిమానాన్ని చాటుకున్నారు . ఈ కార్యక్రమంలో



అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్ , సిమ్మా దుర్గారావు , పెండ్యాల కామరాజు , ఎం డి హుస్సేన్, డి వి రమణ మూర్తి , కొత్తపల్లి భాస్కర రామం, దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , దుడ్డే త్రినాధ్ , కొల్లి సత్యనారాయణ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , మాసా అప్పాయమ్మ , వాడపల్లి జ్యోతిష్ , బత్తెన వెంకటేశ్వరరావు, బత్తెన శివన్నారాయణ , గొల్లపూడి సాగర్ తో బాటుగా అడ్డాల భాస్కర్ (సి టి ఆర్ ఐ బాచి), బేతాల శ్రీనివాసరావు, కొవ్వూరి శ్రీనివాస రెడ్డి , బత్తుల సత్యనారాయణ, కొల్లిమళ్ళ శ్రీనివాసరావు, గోదావరి క్లాత్ వర్కర్స్ యూనియన్ సభ్యులు , ఆర్యాపురం ఆటో కార్మిక యూనియన్ సభ్యులు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొనియున్నారు ..

## పారిశుధ్య కార్మికుల ఋణం తీర్చుకోలేనిది నూతన సంవత్సర వేడుకల్లో ఆళ్ళ హరి






గుంటూరు:(శుభోదయం న్యూస్ ):సూర్యుడు రాక ముందే విధుల్లోకి చేరి ప్రజలు విసర్జించిన మల ముత్రాలను , చెత్త చెదారాన్ని శుభ్రం చేసి, నిద్ర లేచేలోవు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తున్న పారిశుధ్య కార్మికుల ఋణం తీర్చుకోలేనిదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో జరిగిన వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులు , కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు అందచేసి ఘనంగా సన్మానించారు. తొలుత శ్రీనివాసరావుతోటలో పారిశుధ్య కార్మికులతో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పీర్లచావిడి సెంటర్ , సంపత్ నగర్, నల్ల చెరువు ప్రాంతాల్లో వేడుకలకు హాజరై కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసేటువంటి పనులను ఎవరూ చేయలేరని కొనియాడారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన త్యాగధనులంటూ వారిని కొనియాడారు. ప్రత్యక్ష దైవాలుగా పారిశుధ్య కార్మికులు నిలుస్తారని వారికి సమాజం ఎప్పటికీ కృతజ్ఞతగానే ఉంటుందని అయన పేర్కొన్నారు. ఐదేళ్ళ వైసీపీ నియంత పాలన తరువాత ప్రజలు సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. మోదీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేృత్వంలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా ముందుకు సాగుతుందని ఆళ్ళ హరి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి ఉప్పు రత్తయ్య, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్,కార్మిక సంఘ నేత సోమి శంకరావు, బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, సుబ్బారావు, రెల్లి నరసింహ, కోలా అంజి, ఇల్లా చిరంజీవి, బియ్యం శ్రీను, యర్ర శ్రీను, స్టూడియో బాలాజీ, హఫీజ్, సాంబశివరావు నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ సాంబయ్య సచివాలయ సిబ్బంది సునీల , లక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా హైస్కూలును ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



యాడికి జనవరి 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ): మండలంలోని వేములపాడు వద్ద ఉన్న కస్తూరిబా హైస్కూలును అనంతపురం జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా హైస్కూల్లోని ఆర్వో ప్లాంట్ ను తనిఖీ చేసి పిల్లలకు ఆరోగ్యకరమైన మంచినీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. అటు తర్వాత కిచెన్ పరిశీలించి అక్కడ పని చేస్తున్న వంట సిబ్బందితో పిల్లలకు రుచికరమైన ఆరోగ్యకరమైన వంటను చేసి అందివ్వాలని వంటలు నాణ్యత కోసం రాజీ పడకూడదని వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అటు తర్వాత పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించడం జరిగింది. పిల్లలతో ఆయన మాట్లాడుతూ చదువు యొక్క గొప్పతనం గురించి తెలియజేస్తూ, ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని అలాగే మాతృభాష అయినా తెలుగులో కూడా మంచిపట్టు సాధించాలని మీ గ్రామాలలో ఉన్న ఆడపిల్లలను కూడా చదువుకునేలా ప్రోత్సహించాలని, ప్రస్తుత సమాజంలో చదువు లేకపోతే మనుగడ సాగించడం కష్టమని విద్యార్థులకు వివరించడం జరిగింది. కస్తూరిబా హైస్కూల్లో సీటు రావడం ఎంతో కష్టమని వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని సత్ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు మీ గ్రామాలకు మంచి పేరు తేవాలని పిల్లలకు సూచించారు. విద్యార్థులు కొన్ని పాఠ్యాంశాలు నా ఎదురుగా చదివి వినిపించాలని అలా కొన్ని ముఖ్యమైన పాఠ్యాంశాలలోని ఘట్టాలను విద్యార్థులని అడిగి అందులో గ్రామర్ ను ఎలా పలకాలి పదాలను ఎలా పలకాలి అని కొన్ని సూచనలను విద్యార్థులకు తెలియజేశారు. అలాగే 18 సంవత్సరాల లోపు వివాహం చేసుకోవడం చట్టరీత్యా నేరమని అలా ఎవరైనా పెళ్లిళ్లు చేయాలని చూస్తే స్కూల్ హెడ్మాస్టర్ కానీ మీ ఊరిలోని



అంగన్వాడీ కార్యకర్తలకు కానీ మహిళా పోలీసులకి కానీ తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం హాస్టల్లోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి డ్రైనేజ్ వాటర్ సరిగా వెళ్లకపోవడంతో వెంటనే పంచాయతీ సిబ్బందితో మాట్లాడి మరమత్తులు చేపించాలని తెలిపారు. హైస్కూల్లోని టీచర్లందరితో ముఖాముఖి సమావేశం నిర్వహించి హై స్కూల్ లోని పరిస్థితులను మరియు ఇంకా అవసరమయ్యే మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాడికి తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి, డి ఎం హెచ్ వో ఈ. బి. దేవి,డి.ఈ.వో ప్రసాద్ బాబు,ఎం.ఈ.వో ధనలక్ష్మి,ఏ.వో నాగేశ్వర రెడ్డి,తాడపత్రి సబ్ యూనిట్ ఆఫీసర్ చిగురుపాటి శ్రీనివాసులు, యాడికి గవర్నమెంట్ ఆస్పత్రి డాక్టర్ పరమేష్, రాయల్ చెరువు డాక్టర్లు అప్పయ్య,దేవరాజు, హాస్పిటల్ నర్సులు, ఏఎన్ఎం కార్యకర్తలు , యాడికి పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితర అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి సీనియర్ నాయకులు సోమినేని రవీంద్ర








కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):బుధవారం నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యేలను ప్రజాప్రతినిధులను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల గుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను టిడిపి సీనియర్ నాయకులు సోమినేని రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా తొలుత ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల




జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు తదుపరి రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీని మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు తదుపరి టెలికాం బోర్డు అదటి జిల్లా సభ్యులు గుర్రం మాలాద్రి మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు రవీంద్ర తెలిపారు.

## సింగరాయకొండ వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా 2025 నూతన సంవత్సర వేడుకలు





సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-ఈ వేడుకల్లో మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పాకల వైసీపీ కార్యకర్తలు కేశవరపు కృష్ణారెడ్డి ఏపూరి శ్రీను మరియు కుర్ర కళ్యాణ్ ఈ కార్యక్రమానికి కొండేపి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున పాల్గొని మాజీ మంత్రివర్యులు ఆదిమలపు సురేష్ శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమానికి , కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సంధ్య థియేటర్ వ్యవహారంలో..

### డీజీపీ, హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు..

**డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది.**

**సంధ్య థియేటర్ ఘటనపై వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది.**




సంధ్య థియేటర్ వ్యవహారంలో.. డీజీపీ, హైదరాబాద్ సీపీకి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు..డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవహక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటనపై వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. సీనియర్ ర్యాంక్ పోలీస్ అధికారితో విచారణ జరపాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని చెప్పింది. సంధ్య థియేటర్ ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీకి రామారావు అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా లాఠీఛార్జి చేశారని ఆరోపించారు. లాఠీఛార్జి వల్లే రేవతి చనిపోయిందని ఎన్‌హెచ్ఆర్సీ న్యాయవాది రామారావు పేర్కొన్నారు.

## కోర్టు విచారణకు ముందు..

## బంగ్లాదేశ్‌లో అరెస్టైన చిన్మయ్ దాస్ లాయర్ ఆసుపత్రిపాలు




అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ కేసుపై గురువారం అక్కడి హైకోర్టులో విచారణ జరుగనున్నది. అయితే ఆయన తరుపు వాదిస్తున్న న్యాయవాది అస్వస్థత చెందారు. అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. కోల్‌కతా: బంగ్లాదేశ్‌లో అరెస్టైన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ కేసుపై గురువారం అక్కడి హైకోర్టులో విచారణ జరుగనున్నది. అయితే ఆయన తరుపు వాదిస్తున్న న్యాయవాది అస్వస్థత చెందారు. (%శ్రీఖఎవతీ ఫ్ర్శీంజూఞ్ఖ్రశ్రీఅంవం%) అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. ఈ నేపథ్యంలో చిన్మయ్ దాస్ కేసు విచారణపై సందిగ్ధత నెలకొన్నది. బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం అరెస్ట్ చేసిన హిందూ సన్యాసి చిన్మయ్ కృష్ణ దాస్ తరుపున 88 ఏళ్ల లాయర్ రవీంద్రనాథ్ ఘోష్ వాదిస్తున్నారు. బంగ్లాదేశ్‌లోని హిందువుల హక్కుల కోసం కూడా ఆయన పోరాడుతున్నారు.కాగా, న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ డిసెంబర్ రెండో వారంలో భారత్‌కు వచ్చారు. పశ్చిమ బెంగాల్ ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బరాక్‌పూర్‌లో తన కుమారుడితో కలిసి ఉంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేత కునాల్ ఘోష్ మంగళవారం ఆయనను కలిశారు. ఆ తర్వాత న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ తన కుమారుడి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. అయితే ఛాతిలో నొప్పి రావడంతో కోల్‌కతాలోని సేథ్ సుఖ్‌లాల్ కర్నానీ మెమోరియల్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.మరోవైపు బంగ్లాదేశ్‌లో అరెస్టైన చిన్మయ్ కృష్ణ దాస్ బెయిల్‌ను చిట్టగాంగ్ హైకోర్టు నిరాకరించింది. జనవరి 2 వరకు ఆయనకు రిమాండ్ విధించింది. గురువారం రిమాండ్ గడువు ముగియనుండగా చిన్మయ్ కృష్ణ దాస్‌ను కోర్టులో హాజరుపర్చనున్నారు. అయితే ఆయన అక్రమ అరెస్ట్ కేసును వాదిస్తున్న న్యాయవాది రవీంద్రనాథ్ ఘోష్ అస్వస్థతకు గురై కోల్‌కతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో చిన్మయ్ దాస్ కేసు విచారణ కోసం బంగ్లాదేశ్‌లోని హైకోర్టుకు ఆయన హాజరయ్యే పరిస్థితిలో లేనట్లు తెలుస్తున్నది.

## అట్టహాసంగా అయ్యప్ప స్వామి 42 వ మహా పూజ కార్యక్రమం...

వెలసిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 42వ మహా పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఉదయం గణపతి హోమం, స్వామి వారి అభిషేకము, ధ్వజారోహణము వైభవంగా నిర్వహించారు, ఉదయం ఉమామహేశ్వరాలయం దగ్గర ప్రతి సంవత్సరం నిర్వహించు అశ్వ రథ వాహనంలో అయ్యప్ప స్వామి విగ్రహాన్ని పూలతో అలంకరించి, అనంతరం కలశం,పూర్ణ, పుష్కల ఉత్సవ మూర్తి విగ్రహాలతో వెంకటేష్, శంకర్, రామకృష్ణ గురు స్వాములకు మక్తల్ పట్టణ పురవీధుల గుండా భక్తులు వారి కాళ్లకు నీళ్లు పోసి పాద దర్శనం చేసుకున్నారు, గాంధీ చౌక్, సినిమా టాకీస్, ఆజాద్ నగర్ చౌక్ మీదుగా బస్టాండ్ చౌక్ నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు అడుగుల భజన, సన్నాయి కీర్తనలతో అయ్యప్ప స్వామి సన్నిధానానికి చేరుకున్నది, అనంతరం 42వ మహా పడిపూజ కార్యక్రమం అశోక్ గౌడ్, అనిల్ గురు స్వామి ఆధ్వర్యంలో మక్తల్ అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారిచే అయ్యప్ప స్వామికి చందనాభిషేకము, పంచామృత అభిషేకము చేశారు, ఈ కార్యక్రమానికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పూజలో పాల్గొన్నారు, అనంతం వారికి గురుస్వాములు సన్మానం చేశారు, అయ్యప్ప భక్తి పాటలతో నీల గౌడ్,కార్తీక్ చారి గురుస్వామి,వారి బృందంతో అయ్యప్ప నామస్మరణతో, అయ్యా నిన్ను మరువను అయ్యప్ప నిన్ను మరువను అంటూ, పేట తుళ్ళి పాటలతో, అయ్యప్ప సంకీర్తనలతో అయ్యప్ప దేవాలయ ప్రాంగణం భక్తి పాటలతో మారు మ్రోగింది,అనంతరం అయ్యప్ప స్వామికి పుష్పాభిషేకము, వచ్చిన భక్తులు డబ్బుతో కనకాభిషేకము నిర్వహించారు, ఇట్టి స్వామి వారి కనకాభిషేకంను గెలుపొందడానికి భక్తులు పోటాపోటీగా పాల్గొని చివరగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ 5,16,000 అక్షరాల ఐదు లక్షల పదహారు వేలకు దక్కించుకున్నారు,అనిల్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామికి భక్తులు సమర్పించిన డబ్బును ఒక మంచి కార్యానికి వాడటం వల్ల ఆ హరిహర పుత్ర అయ్యప్పఅనుగ్రహం దండిగా ఉంటుందని అన్నారు, ఇట్టి కనకాభిషేకంలో వచ్చిన డబ్బులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతుందని వారు తెలిపారు.అనంతరం 18 మెట్ల పూజా కార్యక్రమం నిర్వహించి మహా మంగళారతి చేశారు, మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల నుంచి విచ్చేసిన అయ్యప్ప స్వాములకు,వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు, అయ్యప్పలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బరస నాయకులు, బిజెపి నాయకులు, మహిళలు, పురుషులు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోజులో పదిన్నర గంటలకుపైగా కూర్చొంటే మరణ ముప్పు!



రోజులో మరీ ఎక్కువ సమయం కూర్చొనే జీవన శైలి కలిగి ఉండటం ఆరోగ్యానికి హానికరమని ఎంఐటీ, హార్వర్డ్ యూనివర్సిటీలు చేసిన తాజా అధ్యయనం హెచ్చరించింది. ఒక రోజులో పదిన్నర గంటల కంటే ఎక్కువ సేపు కూర్చొంటే మరణానికి దారి తీసే గుండె వైఫల్యం తదితర హృద్రోగాలు పెరిగే ప్రమాదముందని తెలిపింది. వాషింగ్టన్, డిసెంబర్ 31: రోజులో మరీ ఎక్కువ సమయం కూర్చొనే జీవన శైలి కలిగి ఉండటం ఆరోగ్యానికి హానికరమని ఎంఐటీ, హార్వర్డ్ యూనివర్సిటీలు చేసిన తాజా అధ్యయనం హెచ్చరించింది. ఒక రోజులో పదిన్నర గంటల కంటే ఎక్కువ సేపు కూర్చొంటే మరణానికి దారి తీసే గుండె వైఫల్యం తదితర హృద్రోగాలు పెరిగే ప్రమాదముందని తెలిపింది. అధ్యయనంలో భాగంగా సగటున 62 ఏండ్ల వయసున్న 89,530 మంది ఆరోగ్యాన్ని ఎనిమిదేండ్ల పాటు పరిశీలించారు.వీరిలో రోజులో 10.6 గంటల కంటే ఎక్కువసేపు కూర్చున్నవారికి మిగతావారితో పోలిస్తే గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. ఇలా ఎక్కువసేపు కూర్చొని పనిచేసేవారు క్రమం తప్పకుండా వ్యాయామం చేసినా వాటి ఫలితాలు వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచలేకపోయాయని అధ్యయనం తెలిపింది. క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటున్న వారు రోజూ 10.6 గంటలకు పైగా కూర్చొంటే వారికి గుండె వైఫల్యం 15 శాతం, హృద్రోగాలతో మరణించే అవకాశం 33 శాతం ఎక్కువని వెల్లడించింది. వ్యాయామం అలవాటు లేని వారు రోజూ 10.6 గంటలకు పైగా కూర్చొంటే వారిలో హృద్రోగాలు, మరణ ముప్పు ప్రమాదం మరీ ఎక్కువని అధ్యయనం తేల్చింది.

# మరణశిక్షను రద్దు చేసిన జింబాబ్వే



జింబాబ్వే: జింబాబ్వే మరణశిక్షను రద్దు చేసింది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం చివరిసారిగా ఈ శిక్షను అమలు చేసిన దేశంలో ఈ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. 1960వ దశకంలో జరిగిన స్వాతంత్ర్య యుద్ధంలో ఒకప్పుడు మరణశిక్షను ఎదుర్కొన్న అధ్యక్షుడు ఎమ్మెర్సన్ మ్నంగాగ్వా పార్లమెంటు ఆమోదించిన బిల్లుకు ఆమోదముద్ర వేశారు. జింబాబ్వేలో ఇప్పటికే దాదాపు 60 మంది ఖైదీలు మరణశిక్షలో ఉన్నారు. ఈ కొత్త చట్టం వారిని విడిచిపెట్టింది. దేశం చివరిసారిగా 2005లో ఒకరిని ఉరితీసింది. ఈ చట్టాన్ని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఆ దేశంలోని బానిసత్వ విముక్తికి ఆశాదీపంగా అభివర్ణించింది. కెన్యా, లైబీరియా మరియు ఘనా వంటి ఇతర ఆఫ్రికన్ దేశాలు ఇటీవల మరణశిక్షను రద్దు చేయడానికి "సానుకూల చర్యలు" తీసుకున్నాయి. అయితే ఇంకా చట్టం చేయలేదని మానవ హక్కుల సంఘం పేర్కొంది. మరణశిక్షకు వ్యతిరేకంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకారం, ప్రపంచంలోని మూడు వంతుల దేశాలు ఉరిశిక్షను ఉపయోగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 113 దేశాల్లో 24 ఆఫ్రికన్ దేశాలు మరణశిక్షను పూర్తిగా రద్దు చేశాయని పేర్కొంది. 2023లో ప్రపంచవ్యాప్తంగా నమోదు చేసిన ఉరిశిక్షలు 1,153 అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. ఇది అంతకుముందు సంవత్సరం(883) కంటే పెరిగాయని తెలిపింది. అయినప్పటికీ ఉరిశిక్షలను అమలు చేసిన దేశాలు 20 నుండి 16కి తగ్గాయని పేర్కొంది. 2023లో ఆమ్నెస్టీ నమోదు చేసిన మొత్తం మరణశిక్షల్లో దాదాపు 90 శాతం ఇరాన్, సౌదీ అరేబియాలో ఉన్నాయని, ఆ తర్వాత సోమాలియా మరియు అమెరికా ఉన్నాయని పేర్కొంది.

# గుజరాత్ స్టీల్ ప్లాంట్‌లో అగ్ని ప్రమాదం


## నలుగురు కార్మికులు మృతి



సూరత్: గుజరాత్‌లోని సూరత్‌లోని హజీరా పారిశ్రామిక ప్రాంతంలోని స్టీల్ ప్లాంట్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో నలుగురు కార్మికులు మృతి చెందగా, మరొకరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌లో ఈ ఘటన జరిగిందని సూరత్ పోలీస్ కమిషనర్ అనుపమ్ సింగ్ గెహ్లాట్ తెలిపారు. బొగ్గును దహనం చేయడంతో ప్లాంట్‌లోని ఒక భాగంలో మంటలు అకస్మాత్తుగా వ్యాపించాయని పేర్కొన్నారు. దీంతో ఆ సమయంలో లిఫ్ట్‌లో ఉన్న నలుగురు కార్మికులు మరణించారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులతో పాటు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్‌తో తదుపరి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. హజీరా పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారి ఒకరు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రమాదవశాత్తు మరణ నివేదికను నమోదు చేయలేదని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన నలుగురిలో ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు అధికారి తెలిపారు. పరికరాల వైఫల్యం కారణంగా కోరెక్స్ ప్లాంట్‌లో ఈ సంఘటన జరిగిందని కంపెనీ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు.

# అందరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలి

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



విజయవాడ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భారతీయులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉదయం కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 'తెలుగు రాష్ట్రాల ప్రజలకు, భారతీయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ముందుగా ప్రజల దర్శనం చేసుకుని, ఆ తరువాత దుర్గమ్మ దర్శనం చేసుకున్నా. ప్రజల ఆదాయం పెంచుతూ ఆరోగ్యంగా ఆనందంగా అమ్మవారు ఉంచాలని కోరుకున్నా. అందరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అర్చకులు సీఎం చంద్రబాబును కలిసి ఆశీర్వాదం అందించారు. అనంతరం సీఎంకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. టీటీడీ డైరీ, క్యాలెండర్ సహా స్వామి వారి ఫోటోను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఈఓ శ్యామలరావు అందించారు.

# మణిపూర్‌లో దాడులు




ఇంఫాల్ : గత 18నెలల నుండి అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో తాజాగా అనుమానిత దళాలు దాడులు చేశారు. కొత్త సంవత్సం బుధవారం తెల్లవారుజామున మణిపూర్‌లోని ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని కదంగ్‌బండ్ ప్రాంతంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని వారి కొండ ప్రాంతాల నుండి మిలిటెంట్లు అధునాతన ఆయుధాలతో అనేక రౌండ్లు కాల్పులు జరిపారు. తెల్లవారుజామున 1 గంటలకు ఇంఫాల్ పశ్చిమ జిల్లాలోని లోతట్టు కడంగ్‌బండ్ ప్రాంతంపై బాంబులు విసిరారని ఒక పోలీసు అధికారి తెలిపారు. పరిస్థితిని అదుపు చేసేందుకు అదనపు భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకున్నప్పటికీ, ఆ ప్రాంతంలో మోహరించిన గ్రామ వాలంటీర్లు కాల్పులను తిప్పికొట్టారు. ఈ కాల్పుల్లో ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. ఈ దాడితో ఇళ్లలో నివసిస్తున్న పలువురు గ్రామస్తులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చిందని వారు తెలిపారు. ఇదిలా ఉండగా, మణిపూర్‌లోని బిష్ణుపూర్, తౌబల్ జిల్లాలలో సెర్చ్ ఆపరేషన్లలో భద్రతా దళాలు భారీ ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని బుధవారం పోలీసులు ప్రకటించారు.

## విద్యార్థులపై లాఠీఛార్జికి వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల భారీ ర్యాలీ

పాట్నా : బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బిపిఎస్‌సి) అభ్యర్థులపై లాఠీఛార్జీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అభ్యర్థులకు మద్దతుగా మంగళవారం పాట్నాలో కాంగ్రెస్, వామపక్షాలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాయి. ఈ ర్యాలీలో కాంగ్రెస్, వామపక్షాల ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. పాట్నాలోని వివిధ ప్రాంతాల నుంచి రాజ్‌భవన్‌కు ఈ ప్రదర్శనను నిర్వహించడానికి ప్రయత్నించారు. ప్రదర్శనకు కాంగ్రెస్ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ ఖాన్, సిపిఐ (మార్క్సిస్ట్-లెనినిస్ట్) లెజిస్లేటివ్ పార్టీ నాయకులు మెహబూబ్ ఆలం నాయకత్వం వహించారు. రాజ్‌భవన్‌కు వెళ్లే మార్గంలో బారికేడ్లను అడ్డుపెట్టి ప్రదర్శనను నిరోధించడానికి పోలీసులు ప్రయత్నించారు. దీంతో పోలీసులు, నాయకుల మధ్య వాగ్వాదం ప్రారంభమైంది. ఈ క్రమంలో సిపిఐ (ఎంఎల్) ఎంపి అర సుదామ ప్రసాద్ కిందపడిపోవడంతో కాలికి గాయమైంది. చివరికి గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాబర్ట్ ఎల్ చోంగ్తును కలుసుకోవడానికి పోలీసులు అనుమతించారు. బీహార్‌కు నూతన గవర్నర్‌గా నియమితులైన మహ్మద్ ఆరిఫ్ ఖాన్ ఇంకా ప్రమాణస్వీకారం చేయకపోవడంతో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి నాయకులు మెమొరాండం సమర్పించారు. గవర్నర్‌కు అందజేస్తానని సెక్రటరీ హామీ ఇచ్చారు. లీకైన పరీక్షను మళ్లీ నిర్వహించాలని, విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని మెమోరాండంలో కోరారు. ఈ నెల 13న నిర్వహించిన బిపిఎస్‌సి పరీక్షా పేపర్ లీకైందని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు ఆదివారం లాఠీఛార్జి చేయడంతోపాటు, నీటి ఫిరంగులు ప్రయోగించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ శ్రీశైలం.. ఓదెల మల్లన్న ఆలయం

భక్తుడి పేరిట వెలుగొందుతున్న గుడి... కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రసిద్ధి

సీతారాములు వనవాస సమయంలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్నట్టు ప్రతీతి

మల్లన్నను దర్శించుకున్నాకే ఎన్నికల బరిలోకి నేతలు

పట్నాలు, బోనాల కోసం పలు రాష్ట్రాల నుంచి భక్తుల రాక




పెద్దపల్లి: 'గజ్జల లాగులను ధరించిన ఓదెల మల్లన్న దండాలో.. మమ్మేలు మా స్వామి దండాలో.. ఆలుమిలా తారడో బోలుమియా గారడో..' అంటూ గంతులు వేస్తూ తమ ఇలవేల్పును దర్శించేందుకు భక్తులు ఆ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. తనకు గాయం చేసిన భక్తుడి పేరునే తన క్షేత్రానికి పెట్టుకొన్న శివుడు.. మల్లన్నగా.. ఓదెల మల్లన్నగా పూజలందుకుంటున్నాడు. తెలంగాణ శ్రీశైలంగా ప్రసిద్ధి చెందాడు. అదే పెద్దపల్లి జిల్లా (%ూవఎుఝుజ్ఞుశ్రీశ్రీఱ ఇఱర్‌తీఱష్‌%) ఓదెల మల్లికార్జునస్వామి ఆలయం. ఆ ఆలయ చరిత్ర తెలుసుకుందాం.

## నాగలి చేసిన గాయంతో..

పూర్వం ఈ ప్రాంతం దండకారణ్యంగా ఉండేది. ఆ రోజుల్లో స్వయంభూలింగంగా వెలసిన మహాశివుడిని పంకజ మహామునీశ్వరుడు నిత్యం కొలుస్తూ తపస్సు చేసేవాడని ప్రతీతి. దీనికి నిదర్శనంగా ఆలయ స్తంభంపై మునీశ్వరుల బొమ్మలు, నామం చెక్కి కనిపిస్తాయి. ఆయన తర్వాత పూజ చేసేవారు లేక శివలింగంపై పెద్దఎత్తున పుట్ట పెరిగింది. అయితే, చింతకుంట ఓదెలు అనే రైతు వ్యవసాయం చేస్తుండగా.. నాగలి కర్ర పుట్టలోని శివలింగానికి తగిలింది. జరిగిన పొరపాటును ఓదెలు తెలుసుకొని, స్వామివారిని మన్నించమని వేడుకున్నాడు. దీంతో ఓదెలుకు శాశ్వత మోక్షాన్ని ప్రసాదించడమే కాకుండా, అతడి పేరుతోనే భక్తులకు దర్శనం ఇస్తానని స్వామివారు చెప్పినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఇప్పటికీ శివలింగానికి నాగలి కర్ర చేసిన గాయాన్ని పోలిన మచ్చ ఉంటుంది. ఈ ఆలయ నిర్మాణ క్రమం, స్తంభ వర్ణ శిలలు, శిల్పాల ఆధారంగా సుమారు 1300 మధ్య కాకతీయుల కాలంలో ఆలయాన్ని పునర్నిర్మించినట్లుగా చారిత్రక ఆధారాలున్నాయని చెబుతున్నారు. ఆ సమయంలో దక్షిణ దిశగా శ్రీభ్రమరాంబ అమ్మవారిని, ఉత్తర దిశగా శ్రీవీరభద్రస్వామిని, క్షేత్రపాలకుడిగా శ్రీభైరవస్వామిని ప్రతిష్ఠించారు.

## మల్లన్న ఆలయానికి సమాంతరంగా సీతారామ చంద్రస్వామి విగ్రహాలు

శ్రీసీతారాములు వనవాసం చేసే సమయంలో రామగిరిఖిల్లా నుంచి ఇల్లంతకుంటకు వెళ్లే దారిలో ఓదెల శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకున్నారని ప్రతీతి. దానికి ప్రతీకగా మల్లన్నస్వామి ఆలయానికి సమాంతరంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహాలను ప్రతిష్ఠించారని స్థానికులు చెబుతుంటారు.

## సంతానం కోసం టెంకాయ బంధనం

'గండాలు తీరితే గండదీపం పెడతాం.. కోరికలు తీరితే.. కోడెలు కడతాం.. పంటలు పండితే.. పట్నాలు వేస్తాం.. పిల్లాజెల్ల సల్లంగా ఉంటే.. సేవలు చేస్తాం' అని స్వామివారికి భక్తులు మొక్కుకుంటారు. వచ్చే భక్తుల్లో చాలామంది సంతానం కోసం 'టెంకాయ బంధనం' కట్టి వారికి సంతానం కలిగిన తర్వాత స్వామివారికి మొక్కుబడి చెల్లిస్తారు. మల్లన్నను దర్శించుకున్న తర్వాతే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

## ఒగ్గుపూజారుల పట్నాలతో..

ఓదెల మల్లన్న సన్నిధిలో భక్తులు స్వామివారి పేరిట పట్నం వేస్తారు. ఒగ్గుపూజారుల చేతిలో ఢమరుకాన్ని మోగిస్తూ శ్రుతిని తలుస్తుండగా స్వామివారికి భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. మండపంలో ఒగ్గు పూజారులు గజ్జెలతో కుట్టిన లాగుల (నిక్కర్లు)తో పూసలు కట్టిన అంగీలు (చొక్కాలు), పూసల కుల్లాయి (టోపీ) సన్నని జాలిచెద్దరు, చేతిలో త్రిశూలం, దానికి చిరుగంటలు, మరోచేతిలో కొరడా (వీరకొల) వంటివి ధరించి భక్తి తన్మయత్వంతో పూనకాలతో ఊగుతూ, గంతులు వేస్తూ.. శివతాండవం చేస్తూ దేవున్ని ప్రత్యేకంగా కొలవడం విశేషం.

## పలు రాష్ట్రాల నుంచి భక్తుల రాక

ఏటా సుమారు రూ.2 కోట్లకుపైగా ఆదాయం సమకూరే ఓదెల శ్రీమల్లికార్జునస్వామి దేవాలయానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచే కాక రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.


## భక్తుడి పేరుతో దర్శనం

చింతకుంట ఓదెలు అనే భక్తుడి పేరు మీద మల్లన్న క్షేత్రం విరాజిల్లు తోంది. శ్రీరాముడు కూడా మల్లన్నను దర్శించుకొని పూజలు చేశాడని ప్రతీతి. శ్రీశైలం, ఓదెల ఆలయం రెండు ఒకే సమయంలో నిర్మించడంతో తెలంగాణ శ్రీశైలం అని ఈ ఆలయానికి పేరు వచ్చింది. కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని పునర్నిర్మించారు.

## బుధ, ఆదివారాల్లో రద్దీ


ఉగాది పర్వదినం రోజున ఎడ్లబండ్లతో దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఆ తర్వాత జాతర ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పెద్దపట్నాలు, అగ్నిగుండాలు దాటడంతో ఏటా జాతర సాగుతుంది. ఆలయంలో పలు అభివృద్ధి పనులు, నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వాటి నిర్మాణాలకు సహకరించిన దాతలకు జాతర సమయంలో ప్రత్యేక గుర్తింపు కల్పిస్తాం.

# అభివృద్ధా.. అంతరమా..?




సాధారణంగా కనిపించే లెక్కలు అసాధారణమైన అనేక అంశాలను మనకు పట్టి ఇస్తాయి. మన దేశ ప్రజలు దేని మీద ఎంత ఖర్చు చేస్తున్నారు లాంటి లెక్కలు చూసినప్పుడు సమాజంలో వచ్చిన అనేక మార్పులు కళ్ళకు కడతాయి. అతి విస్తృత స్థాయిలో దాదాపు 2.61 లక్షల గృహాలను సర్వే చేసి సేకరించిన సమాచారంతో గణాంకాలంటే ఇక వేరే చెప్పేది ఏముంది! ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గృహ వినియోగ వ్యయ సర్వే (హెచ్‌సీఈఎస్) అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. 2023 ఆగస్ట్ నుంచి 2024 జూలై మధ్య ప్రజల వినియోగాన్ని ఈ తాజా సర్వే ఫలితాలు తెలియజేస్తున్నాయి. సర్వసాధారణంగా అయిదేళ్ళకోసారి జరిపే ఈ సర్వేను వరుసగా గత ఏడాది, ఈ సంవత్సరం కూడా నిర్వహించడం విశేషమే. ప్రజా క్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన పథకాలు, అనుసరించాల్సిన విధానాలకు ఇలాంటి సర్వే ఫలితాలు దిక్సూచి. అలాగని వాస్తవాల సమగ్ర స్వరూపాన్ని ఇవి ప్రతిబింబిస్తాయని అనుకోలేం. అనేక ఇతర అంశాలు ఈ గృహవినియోగ వ్యయం లెక్కలను ప్రభావితం చేస్తాయన్న సంగతి విస్మరించి, వీటిని బట్టి జనజీవన ప్రమాణాల స్థాయిని నిర్ధారిస్తే అది సరికాదు. వేతనాలతో సహా అనేక ఇతర అంశాలపై సమాచారంతోనూ బేరీజు వేసుకోవాలి. 2023-24కి గాను కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ గత వారం విడుదల చేసిన ఈ హెచ్‌సీఈఎస్ సర్వే అనేక అంశాలను విశ్లేషకుల దృష్టికి తెచ్చింది. దేశ ఆర్థిక రంగంలో వినియోగదారుల డిమాండ్ ఏ మేరకుంది, మరీ ముఖ్యంగా మహానగరాల్లో ఎలా ఉంది, దాన్నిబట్టి మన ఆర్థిక వ్యవస్థ ప్రస్థానాన్ని ఎలా అంచనా వేయాలనే దానిపై కొంతకాలంగా అనేక సందేహాలు, ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా హెచ్‌సీఈఎస్ సర్వే ఫలితాల పట్ల అందరిలో ఆసక్తి నెలకొంది. నిజానికి, దాదాపు 11 ఏళ్ళ విరామం తర్వాత గడచిన రెండేళ్ళుగా ఈ సర్వేలు వెలువడడం విశేషం. గడచిన ఏడాదితో పోలిస్తే 2023-24లో ఆహారపదార్థాలపై జనం వెచ్చించే మొత్తం పెరిగినట్టుగా తాజా సర్వేలోని గణాంకాలు చెబుతున్నాయి. గ్రామీణ కుటుంబాలు చేసే మొత్తం ఖర్చులో సైతం... తిండికి వెచ్చించేది మునుపు 2022-23లో 46.4 శాతం ఉండేది. ఇప్పుడు 2023-24లో అది 47.04కి పెరిగింది. పట్టణప్రాంత నివాసాల్లోనూ ఇలాంటి పరిస్థితే. ఆహారంపై జనం ఎక్కువ వ్యయం చేస్తున్నా, ఇప్పటికీ ఇంటి బడ్జెట్‌లో ఆహారేతర అంశాలదే సింహభాగం. ఆహారం మీద చేస్తున్న ఖర్చు ఏటేటా పెరుగుతున్నదన్నది మాత్రం స్పష్టం. అంత మాత్రం చేత ప్రజలందరి జీవన ప్రమాణాలు, పౌష్టికాహారం పట్ల శ్రద్ధ, ఆహార భద్రత అధికమయ్యాయని అనుకోలేం. ఆహార ద్రవ్యోల్బణం పెరగడంతో తిండిపై జనం చేయాల్సి వస్తున్న ఖర్చు కూడా అనివార్యంగా పెరిగిందన్నది విస్మరించలేం. ఇంకా చెప్పాలంటే, ఈ 2023-24లో గృహవినియోగ వ్యయం 8 - 9 శాతం దాకా పెరిగింది కానీ, అందుకు కూడా ద్రవ్యోల్బణమే ప్రధాన కారణం. దాన్ని గనక తీసేస్తే, అసలు సిసలు లెక్కల్లో వినియోగం ఏ మేరకు పెరిగిందన్నది తెలుతుంది. ఆ రకంగా చూస్తే, గృహవినియోగ వ్యయం కేవలం 3.5 శాతమే పెరిగిందట. ఆ పెరుగుదల కూడా 2024 ఆర్థిక సంవత్సరంలోని వాస్తవిక స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 8.2 శాతం కన్నా చాలా తక్కువ. అదీ విశ్లేషకులు తేలుస్తున్న మాట. అంటే, సర్వే గణాంకాలు పైకి ఏమి చెప్పినా, అసలు సిసలు వినియోగ వ్యయ వృద్ధి నత్తనడకనే సాగుతోందని అర్థం. దీనికీ మళ్ళీ కారణం - ద్రవ్యోల్బణం, అందులోనూ ఆహార ద్రవ్యోల్బణమే. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలి. సర్కారు సైతం ఈ సంగతి గ్రహించకపోలేదు. ఆహార సరఫరా వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు ప్రయత్నం కూడా చేసింది. ఆహార నిల్వలు, అలాగే కొన్ని ఆహార పదార్థాలు - కూరగాయల ఎగుమతులపై నిషేధం, వంట నూనెల లాంటి వాటిపై దిగుమతి సుంకాల తగ్గింపు తదితర చర్యలు చేపట్టింది. ఈ చర్యల వల్ల కొంత ఫలితం వచ్చింది. ఆహార ద్రవ్యోల్బణానికి ఒక మేర ముకుతాడు వేయగలిగారు. కానీ, ఇవన్నీ శాశ్వత పరిష్కారం చూపలేవు. ఇవాళ్టికీ మనం వ్యవసాయాధార దేశం కావడం, అందులోనూ మన వ్యవసాయమంతా ప్రధానంగా వర్షాధారమైనది కావడం ప్రధానమైన అవరోధం. ఇక, తాజా సర్వే ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో తలసరి నెలవారీ గృహ వినియోగ వ్యయం నిరుటి రూ. 3,773 నుంచి రూ. 4,122కు పెరిగింది. పట్టణాల్లో అది రూ. 6,459 నుంచి రూ. 6,996కు హెచ్చింది. ఖర్చు విషయంలో గ్రామీణ - పట్టణ ప్రాంతాల మధ్య అంతరం అంత కంతకూ వేగంగా తగ్గుతోందని ఈ సర్వే డేటా చెబుతోంది. పుష్కరకాలం క్రితం 2011-12లో ఆ వ్యత్యాసం 83.9 శాతం. నిరుడు అది 71.2 శాతం. ఇప్పుడు 69.7కు తగ్గాయని సర్వే మాట. ఖర్చుల్లో అంతరాలు తగ్గినట్టు పైకి కనిపిస్తున్నా, అది వేతనంలో గణనీయమైన పెరుగుదల వల్ల వచ్చినవని చెప్పలేం. ఎందుకంటే, 2023-24తో ముగిసిన అయిదేళ్ళ కాలంలో గ్రామీణ వేతనాలు నామమాత్రంగా 5.2 శాతమే పెరిగాయి. పైగా, వాస్తవ వేతన వృద్ధి మైనస్ 0.4 శాతమే. అంటే, ఇవాళ్టికీ గ్రామీణ - పట్టణ, ధనిక - పేద అంతరాలు గణనీయంగానే ఉన్నాయన్నది నిష్ఠుర సత్యం. ఎక్కువగానే ఖర్చు పెడుతున్నారన్నది సర్వేల సారమైనా, చాలీచాలని జీతాలతో, బతుకు బండి ఈడుస్తున్న బడుగుల మాట ఏమిటి? అసలు ఖర్చే పెట్టలేని సగటు ప్రాణుల స్వరాలను ఈ సర్వేలు సరిగ్గా పట్టుకోగలుగుతున్నాయా? ఆ అసమానతలు తొలగించగలిగితేనే ప్రయోజనం. తొలగించడానికి తోడ్పడగలిగితేనే ఈ లెక్కలకు సార్థకత.

# సుపరిపాలన సూచీకి మంగళం తదుపరి సూచిక వచ్చే సంవత్సరమే



న్యూఢిల్లీ : 2023వ సంవత్సరానికి సంబంధించిన సుపరిపాలన సూచీని విడుదల చేయరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ద్వైవార్షిక సూచికలను సుపరిపాలన వారంలో (డిసెంబర్ 19 నుండి డిసెంబర్ 25 వరకూ) విడుదల చేయాల్సి ఉండగా ఆ పని జరగలేదు. కాగా దీనిని వచ్చే సంవత్సరం ప్రచురించాలని కేంద్రం భావిస్తోంది. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా 2019 డిసెంబర్ 25న సుపరిపాలన సూచీని విడుదల చేయడం ప్రారంభించారు. ఆ రోజునే సుపరిపాలన దినంగా పాటిస్తున్నారు. వ్యవసాయం, ఆర్థిక పాలన, ప్రజారోగ్యం, పౌరుల కేంద్రంగా పరిపాలన వంటి వివిధ రంగాలకు చెందిన యాభై సూచికలను పరిగణనలోకి తీసుకుంటారు. పెద్ద రాష్ట్రాలకు సంబంధించి 2019 ర్యాంకింగ్స్‌లో తమిళనాడు, 2021 ర్యాంకింగ్స్‌లో గుజరాత్ మొదటి స్థానంలో నిలిచాయి. సుపరిపాలన సూచీని విడుదల చేయాలని సిబ్బంది, ప్రజా సమస్యలు, పెన్షన్ల మంత్రిత్వ శాఖకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవియన్సెస్ (డీఏఆర్‌పీజీ) డిసెంబర్ 7న భావించింది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 19-24 తేదీల మధ్య దేశవ్యాప్త ప్రచారం చేపడతామని ప్రకటించింది. ఆ వారంలో ప్రత్యేక ప్రచారం 4.0, 2023 సుపరిపాలన సూచీ, సీపీజీఆర్ఏఎంఎస్ వార్షిక నివేదిక విడుదల చేస్తామని పత్రికా ప్రకటనలో ప్రకటించింది కూడా. దానికి ముందే నవంబరులో మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక (2023-24)ను విడుదల చేశారు. 'మొదటి జీజీఐని 2019లో, రెండో దానిని 2021లో విడుదల చేశాము. 2023కు సంబంధించిన మూడో జీజీఐని రూపొందించడం జరిగింది. దానిని త్వరలోనే విడుదల చేస్తాం' అని ఆ నివేదికలో మంత్రిత్వ శాఖ తెలిపింది. డిసెంబర్ 23న జీజీఐని విడుదల చేయాలని భావించారని, అయితే ప్రభుత్వం అందుకు సుముఖత చూపలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 2023కు సంబంధించి రాష్ట్రాల నుండి సమాచారాన్ని సేకరించడం, దానికి సంబంధించిన సూచీని 2024 చివరలో విడుదల చేయడం అంటే ఆ సమాచారం పాతబడిపోయిందని, దానికి కాలం చెల్లిందని అర్థమని ఆ వర్గాలు వివరించాయి. మళ్లీ కసరత్తు ప్రారంభించి కొత్త సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని తెలుస్తోంది. దీనిపై డీఏఆర్‌పీజీ కార్యదర్శి వి.శ్రీనివాస్‌ను సంప్రదించగా 'రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలపై అంచనాలు వేసి రెండు సంవత్సరాలకు ఒకసారి జీజీఐని ప్రచురించడం జరుగుతుంది. తదుపరి ఎడిషన్ 2025 చివరలో ప్రచురితమవుతుంది. 2021, 2019 నివేదికలను డీఏఆర్‌పీజీ విడుదల చేసింది. 2021-2024కు సంబంధించి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, జమ్మూకాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా సుపరిపాలన సూచీలను ప్రచురించడం జరిగింది' అని చెప్పారు. 2021 సూచీని ఆ సంవత్సరం డిసెంబర్ 25న కేంద్ర హోం మంత్రి అమిత్ షా విడుదల చేశారు. పది రంగాలకు చెందిన 58 సూచికలను అది క్రోడీకరించింది. గుజరాత్ మొదటి స్థానంలో నిలవగా 2019తో పోలిస్తే పది రాష్ట్రాలు మెరుగైన ఫలితాలు సాధించాయి.

## దక్షిణ కొరియాలో మరింత ముదిరిన రాజకీయ సంక్షోభం..



సియోల్ : దక్షిణ కొరియాలో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. అభిశంసనకు గురైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ సీనియర్ సహాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేయనున్నట్లు బుధవారం ప్రకటించారు. యూన్ అభిశంసనపై విచారణను చేపట్టేందుకు కొత్త న్యాయమూర్తులను నియమించడానికి తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సాంగ్ మోక్ ఆమోదించిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడింది. యూన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్, పాలసీ చీఫ్, జాతీయ భద్రతా సలహాదారు, విదేశీ వ్యవహారాలు, భద్రతపై ప్రత్యేక సలహాదారు, అలాగే ఇతర సీనియర్ కార్యదర్శులు రాజీనామా సమర్పించే వారిలో ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది. అధ్యక్ష కార్యాలయం కూడా ఓ సందేశంలో ఈ విషయాన్ని ధృవీకరించింది. వీరంతా గతంలోనూ రాజీనామాలు సమర్పించారు. కానీ రాష్ట్రపతి లేదా ప్రధాని వారి రాజీనామాలను ఆమోదించలేదు. రాజ్యాంగ న్యాయస్థానానికి ఇద్దరు కొత్త న్యాయమూర్తుల నియామకాన్ని చోయ్ మంగళవారం ఆమోదించారు. తొమ్మిది మంది సభ్యులు కలిగిన కోర్టులో మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 8కి చేరింది. యూన్ కేసులో ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే కనీసం ఆరుగురు న్యాయమూర్తుల మద్దతు అవసరం. యూన్ సుక్ యోల్ అరెస్టుకు ఆ దేశ అత్యున్నత న్యాయస్థానం మంగళవారం వారెంట్లు జారీ చేసింది. ఆయన నివాసంలో, కార్యాలయంలో సోదాలు చేపట్టేందుకు కూడా కోర్టు అనుమతించింది. యూన్ పాలక పీపుల్ పవర్ పార్టీ చోరు నిర్ణయాన్ని వ్యతిరేకించింది. ఆయన నిర్ణయం 'పిడివాదం' అని విమర్శించింది. ఎవరితోనూ సంప్రదింపులు జరపలేదని పేర్కొంది.

## అదానీ సంస్థతో విద్యుత్ ఒప్పందం రద్దు




చెన్నై : అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ ( టిఎన్‌జిఇడిసిఐ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి. 2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ఫైనాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

## ఆర్ఎస్ఎస్, బిజెపిలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్నాయి



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వచ్చే నెల ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి నేతలు ఓట్లను తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బిజెపి నేతల ఈ చర్యలపై కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓట్లే కీలకం. అలాంటి ఓట్లను తొలగించి ఆర్ఎస్ఎస్, బిజెపిలు ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కి రాసిన లేఖలో పేర్కొన్నారు. 'గతంలో బిజెపి నేతలు చేసిన తప్పులకు ఆర్ఎస్ఎస్ మద్దతిస్తుందా? బిజెపి నేతలు ఓట్ల కోసం డబ్బును పంచారు. ఢిల్లీలోని దళితులు, పూర్వాంచల్ కమ్యూనిటీకి చెందిన వారి ఓట్లను బిజెపి నేతలు తొలగించారు. ఈ చర్య సరైనదని ఆర్ఎస్ఎస్ భావిస్తుందా? బిజెపి, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందని ఆర్ఎస్ఎస్ భావించడం లేదా? అని కేజ్రీవాల్ మోహన్ భగవత్‌కి రాసిన లేఖలో ప్రశ్నించారు. కాగా, సోమవారం ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ బిజెపిని విమర్శించారు. ఢిల్లీలోని షాదరా నియోజకవర్గంలో బిజెపి నేత విశాల్ భరద్వాజ్ ఓట్ల తొలగింపు కోసం దరఖాస్తులు చేశారని విమర్శించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



ఇంటర్నెట్ : నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. "హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సుతో ఆశీర్వదించబడాలి" అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా న్యూ ఇయర్ సంబరాలు

నయా సాల్ జోష్

ముమ్ముందు కిరిబాటీ,

చివరగా న్యూ సమోవా

2025కు వేడుకగా

స్వాగతం పలికిన ప్రజలు



న్యూఢిల్లీ: ఆంగ్ల సంవత్సరాది సర్వత్రా నూతనోత్తేజం నింపింది. వేడుకలు, పార్టీలతో ఉత్సవ వాతావరణం నడుమ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు న్యూ ఇయర్‌కు స్వాగతం పలికారు. ఏ దేశంలో చూసినా ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలన్నీ భారీ జనసందోహంతో కిటకిటలాడాయి. వాణిజ్య సముదాయాలు, హోటళ్లు తదితరాలు కళకళలాడాయి. ఎప్పట్లాగే క్రిస్మస్ ఐలాండ్‌గా పేరొందిన కిరిబాటీ రిపబ్లిక్ 2025ను స్వాగతించిన తొలి దేశంగా నిలిచింది. ఎంత ముందుగా అంటే, అమెరికా కాలమానం ప్రకారం డిసెంబర్ 31 ఉదయం ఐదింటికే అక్కడ నూతన సంవత్సర వేడుకలు మొదలైపోయాయి! తర్వాత పావు గంటకే పసిఫిక్ మహాసముద్రానికి దక్షిణాన ఉన్న చాదం ఐలాండ్స్‌లో, ఆ వెంటనే న్యూజిలాండ్‌లో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నాయి. అర్ధరాత్రి క్యాలెండర్ మారి 2024 డిసెంబర్ 31 కాలగర్భంలో కలిసిపోతూనే న్యూజిలాండ్‌లోని ఆక్లండ్ నగరంలో సంబరాలు మిన్నంటాయి. తర్వాత ఆస్ట్రేలియా, జపాన్ తదితర దేశాలూ వేడుకల్లో పాలుపంచుకున్నాయి. ఆస్ట్రేలియాలోని చారిత్రక సిడ్నీ మార్బర్ బ్రిడ్జి బాణసంచా పేలుళ్లు, కళ్లు మిరుమిట్లుగొలిపే లేజర్ షోలతో పట్టపగలును తలపించింది. బ్రెజిల్‌లోని రియోడిజనిరో నగరంలో న్యూ ఇయర్ సంబరాలు మిన్నంటాయి. కోపాచబానా బీచ్ ఏకంగా 12 నిమిషాల పాటు బాణసంచా వెలుగుల్లో తళుకులీనింది. అక్కడి వేడుకల్లో ఏకంగా 20 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌లో వందేళ్ల సంప్రదాయం ప్రకారం బాల్ డ్రాప్ వేడుక జరగనుంది. జోనాస్ బ్రదర్స్, సోఫీ ఎలిస్-బెక్స్టర్, రీటా ఓరా తదితరులు సంగీత ప్రదర్శనలతో అలరించనున్నారు. అమెరికాలోని ఇతర నగరాలూ సంబరాలకు సిద్ధమయ్యాయి. అమెరికన్ సమోవా ప్రజలు ఎప్పట్లాగే అందరికన్నా ఆలస్యంగా న్యూ ఇయర్‌కు స్వాగతం చెప్పనున్నారు. న్యూజిలాండ్‌తో పోలిస్తే ఏకంగా 24 గంటల తర్వాత అక్కడ తేదీ మారుతుంది! యుద్ధాలు, సంక్షోభాలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌తో పాటు పలు పశ్చిమాసియా దేశాల్లో మాత్రం న్యూ ఇయర్ సందడికి బదులు ఎప్పట్లా శ్మశాన నిశ్శబ్దమే తాండవించింది.


### భారత్‌లో సందడి

భారత్‌లో దేశవ్యాప్తంగా న్యూ ఇయర్ వేడుకలు దుమ్మురేపాయి. రాజధాని ఢిల్లీ మొదలుకుని అన్ని ప్రధాన నగరాల్లోనూ పలు కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ప్రజలంతా ఇళ్లను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించుకున్నారు. వేడుకగా కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. ఢిల్లీలోని ఇండియా గేట్, కోల్‌కతాలో విక్టోరియా మెమోరియల్, ముంబైలో గేట్‌వే ఆఫ్ ఇండియా, చెన్నై మెరినా బీచ్, బెంగళూరు బ్రిగేడ్ రోడ్ తదితర చోట్ల జనం ఇసుక వేసినా రాలనంతగా కన్పించారు. ఇక గోవాలోనైతే కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఏ నగరంలో చూసినా క్లబ్బులు, పబ్బులు, హోటళ్లు, రెస్టారెంట్లు, మాల్స్, పార్కులు తదితరాలన్నీ కిటకిటలాడాయి. అవాంఛనీయ ఘటనలను నివారించేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మందుబాబులకు ముకుతాడు వేసేందుకు అన్ని నగరాల్లోనూ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు. ప్రముఖ పర్యాటక ప్రాంతాలన్నింటికీ తాకిడి విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా గత 50 ఏళ్లలో ఎన్నడూ లేనంతటి హిమపాతంతో తడిసి ముద్దవుతున్న ఉత్తరాఖండ్, కశ్మీర్ తదితర చోట్లకు జనం పోటెత్తారు. ఉత్తరాఖండ్‌లోని హర్షిల్, దయారా, సంక్రి వంటి మారుమూల ప్రాంతాలకు కూడా దేశం నలుమూలల నుంచీ పర్యాటకులు విరగబడ్డారు. చుట్టూ మంచు నడుమ టెంట్లు, క్యాంపుల్లో బస చేశారు. అర్ధరాత్రి కాగానే న్యూ ఇయర్ సంబరాల్లో మునిగిపోయారు. అక్కడి హోటళ్లు, దాబాలు అత్యంత వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు జరిపి ఆకట్టుకున్నాయి. కుంభమేళా నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో కొలువుదీరిన కుంభనగరిలో కూడా న్యూ ఇయర్ వేడుకలు అలరించాయి.

# 'స్లో ట్రావెలింగ్' పేరుతో పర్యాటక ఉద్యమం

- ప్రపంచ పర్యాటకంలో కొత్త ఒరవడి
- ఎక్కువ ప్రాంతాలను చుట్టిరావడంకంటే ఒకే గమ్యస్థానాన్ని సంపూర్ణంగా అన్వేషించేందుకు ఆసక్తి
- ఒత్తిళ్ల నుంచి ఉపశమనం పొందేందుకు స్లో ట్రావెలింగ్ వైపు మొగ్గు
- ప్రకృతి ఒడిలో మమేకమవడంఓ చికిత్సగా అభివర్ణిస్తున్న నిపుణులు
- 2025లో భారత్‌లో 'స్లో ట్రావెల్'లో 10 శాతం వృద్ధి రేటు అంచనా

## దేశంలో స్లో ట్రావెలింగ్‌లో అహ్మదాబాద్‌కు అగ్రస్థానం



అమరావతి: ప్రపంచవ్యాప్తంగా పర్యాటక ట్రెండ్ మారుతోంది. ఉరుకుల పరుగుల ప్రయాణాలకు బదులు స్థిర అన్వేషణల వైపు గమ్యం సాగుతోంది. స్థానిక సంస్కృతి, ఆచార వ్యవహారాలను సంపూర్ణంగా అర్థం చేసుకునేలా 'స్లో ట్రావెల్'పేరుతో పర్యాటక ఉద్యమం ఊపందుకుంటోంది. స్లో ట్రావెల్‌లో పర్యాటక ప్రదేశాల పరిమాణం కంటే.. అందులోని నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గజిబిజి జీవితాలను పూర్తిగా స్విచ్ ఆఫ్ చేసుకుని ప్రకృతి ఒడిలో మునిగిపోయేలా ప్రణాళికలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే 2025 సంవత్సరం 'స్లో ట్రావెల్'ఇయర్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### రైళ్లకు జై కొడుతున్నారు

2024లో 81శాతం మంది విశ్రాంతి కోసం, రోజువారీ ఒత్తిళ్ల నుంచి బయట పడేందుకు స్లో వెకేషన్లకు వెళ్లినట్టు 'ట్రావెల్ అండ్ టూర్ వరల్డ్'పేర్కొంది. ఇందులో మూడొంతుల మంది సాంస్కృతిక, చారిత్రక అన్వేషణ, వారసత్వ ప్రదేశాల సందర్శనలకు విలువ ఇస్తున్నట్టు గుర్తించింది. స్లో ట్రావెల్‌లో భాగంగా అధిక శాతం మంది రైలు ప్రయాణాలకు జైకొడుతున్నట్టు తేలింది. సుదూర గమ్యస్థానాలకు విమాన, కారు ప్రయాణాలకు ఖర్చుతో కూడుకోవడం, ఒక్కోసారి రిమోట్ గమ్యస్థానాలను చేరుకోలేకపోవడంతో రైలు మార్గాలను ఎంచుకుంటున్నారు. ముఖ్యంగా యువత సైక్లింగ్, బైక్ రైడ్‌లలో సోలోగా స్లో ట్రావెల్‌కు వెళ్తున్నారు. ఇటీవల కాలం నదీ అందాలను ఆస్వాదించేందకు క్రూయిజ్‌ల ప్రయాణాలను ఎంపికలు పెరిగాయి.

### అహ్మదాబాద్.. అగ్రస్థానం

భారతదేశంలో అహ్మదా బాద్ నగరం సుదీర్ఘ సందర్శనలలో పాల్గొనే వారికి అగ్ర ఎంపికగా ఉద్భవించింది. గోవా, అయోధ్య తరువాత ఈ ప్రాంతంలో ఎక్కువగా గడిపేందుకు ప్రసిద్ధి చెందింది. విదేశాలకు వెళ్లే భారతీయ ప్రయాణికులు ముఖ్యంగా ఆసియాలో థాయ్‌లాండ్‌లోని ఖావో లాక్, జపాన్‌లోని టోక్యో, దక్షిణ కొరియాలోని సియో ల్, మలేషియాలోని పెర్హెన్షియన్ దీవులు, వియత్నాంలోని హొచిమిన్ సిటీకి ఎక్కువగా ఆకర్షితులవుతున్నట్టు డిజిటల్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్ అగోడా ప్రకటించింది.

### భారత్‌లో 10% వృద్ధి అంచనా

నిత్యం పని జీవితంలో ఒత్తిళ్లు తారస్థాయికి చేరుకోవడంతో సెలవులు తీసుకోవడం గతంతో పోలిస్తే విలువైనది మారింది. ఆఫ్‌బీచ్ వెకేషన్లు, కొత్త అన్వేషణల గమ్యస్థానాలకు ప్రయాణించడం మానసిక చికిత్సగా భావిస్తున్నారు. 2025లో అత్యధికులు 'స్లో ట్రావెల్'కు జైకొడుతున్నారు. ఇది 2025లో 10 శాతం వార్షిక వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందని ట్రావెల్ కంపెనీలు అంచనా వేస్తున్నాయి. చాలామంది పర్యాటకులు గమ్యస్థానాలను పూర్తిగా అస్వాదించలేకపోతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఎక్కువ ప్రదేశాలను చుట్టిరావడం కంటే స్థానిక సంస్కృతిలో లీనమవ్వడం, మరింత అర్థవంతంగా ప్రయాణాన్ని మార్చుకోవడమే ప్రధాన ఉద్దేశంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రజలు నిత్యం పిల్లలను పెంచడం, ఆఫీస్ సమావేశాలు, కుటుంబ కార్యక్రమాలంటూ బిజీ షెడ్యూల్‌లో మునిగిపోతున్నారు. ఇలాంటి తరుణంలో మానసిక విశ్రాంతి, ఆహ్లాదాన్ని పొందేందుకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. కొత్త ఆహారాన్ని రుచి చూడటం, కొత్త దృశ్యాలను కళ్లతో బంధిస్తూ విశ్రాంతిని పొందే ప్రదేశాలను కోరుకుంటున్నట్టు ట్రావెల్ సంస్థలు చెబుతున్నాయి.

# ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల



దేశంలో ఆహార పదార్థాల ధరలు ఠారెత్తిస్తున్నాయని కేంద్ర గణాంకశాఖ తాజాగా విడుదల చేసిన 'కుటుంబ వినియోగ వ్యయం-2023-24' నివేదిక స్పష్టం చేసింది. కొత్త గృహ వినియోగ సర్వే డేటా అంతకు ముందు సంవత్సరం కంటే ఆహార పదార్థాలపై వ్యయం పెరిగిందని వెల్లడించింది. ఈ సర్వే గతేడాదికి సంబంధించినది. ఈ సంవత్సరం డేటా కనుక వస్తే ధరల వికటాట్టహాసం మరింత ఆవిష్కృతం అవుతుంది. 2023-24లో కుటుంబ నెలవారీ ఖర్చుల్లో గ్రామీణులు ఆహారం కోసం చేసిన ఖర్చు 47.04 శాతం కాగా అంతకు ముందు సంవత్సరం ఆ వ్యయం 46.40 శాతంగా ఉంది. నిరుడు పట్టణ వాసుల్లో ఆహారం కోసం చేసిన ఖర్చు 39.68 శాతం కాగా మునుపటి ఏడాది అది 39.17 శాతం. కుటుంబాల ఆహార ఖర్చు అంతకంతకూ పెరగడమంటే దానర్థం నిత్యావసరాలైన బియ్యం, ఉప్పు, పప్పు, చక్కెర, వంట నూనె, కూరగాయల ధరలు పెరుగుతున్నాయనే. ధరల పెరుగుదల ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదల తీవ్రతను సూచిస్తోంది. ఆహారంపై ఖర్చు గడచిన పన్నెండేళ్లల్లో, సంవత్సర సంవత్సరానికీ పెరుగుదల రేటు అంత పెద్దది కానప్పటికీ, మునుపటి సంవత్సరంనాటి ద్రవ్యోల్బణం పెరుగుదల రేటుతో పోల్చితే గృహ వినియోగ అంశాలను ప్రభావితం చేశాయని నివేదిక తెలుపుతోంది. ఏ గణాంకాలను ఏ రకంగా విశ్లేషించినా వాస్తవంలో జనసామాన్యానికి ధరలు మంట పుట్టిస్తున్నాయని, వారు ఆహారం కోసం చేసే ఖర్చు పెరుగుతోందన్నది వాస్తవ చిత్రం. ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచామని చెబుతున్న మోడీ ప్రభుత్వం ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలపై నాలుక మడత పెడుతోంది. మరో వైపు నిత్యావసరాల ధరల అదుపునకు ఆహార పదార్థాల నిల్వలపై పరిమితులు, ఎగుమతులపై నిషేధం, ఎక్స్‌పోర్టులపై సుంకాల పెంపు వంటి కాయకల్ప చర్యలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తోంది. ఆ చర్యలు ధరల పెరుగుదలను స్వల్పంగా కూడా కట్టడి చేయలేకపోతున్నాయని పూట గడవటం కష్టంగా పరిణమించిన ప్రజల దైనందన జీవనం తెలియజేస్తోంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికి మరొక ముఖ్య కారణం వ్యవసాయ సంక్షోభం, వాతావరణ మార్పులు. ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగాన్ని బలిపీఠం మీదికి ఎక్కించగా, కరువులు, తుపాన్లు, ఇతర విపత్తులు సాగును ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. పోషకాహార లోపం వలన చిన్నారుల్లో, మహిళల్లో ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలు రోజూ చర్చించుకుంటున్నవే. ప్రపంచ ఆకలి సూచిలో భారత దేశం స్థానం ఎక్కడో చిట్ట చివరన కునారిల్లుతోంది. కొన్నేళ్లుగా మన స్థానంలో ఎలాంటి మార్పు లేదు. 2030 నాటికి ఆకలి లేని ప్రపంచాన్ని సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యం సమీప భవిష్యత్తులో నెరవేరే జాడ కనిపించట్లేదు. ఈ పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరల పెరుగుదల, ప్రమాదకర స్థాయికి ఆహార ద్రవ్యోల్బణం ప్రజలను ఇంకా ఆహారాన్ని దూరం చేస్తుంది. అధిక ఆహార ద్రవ్యోల్బణం అధిక రిటైల్ ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వడ్డీ రేట్లు తగ్గించకుండా అడ్డుకునేలా చేస్తుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు ఆహార ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోరాదన్న డిమాండ్ ప్రముఖంగా ముందుకొస్తోంది. ప్రస్తుతానికి దానిపై ఆర్‌బిఐ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ భవిష్యత్తులో ఆ దిశగా ఆర్‌బిఐ అడుగులు పడవచ్చన్నది ఆర్థిక విశ్లేషకుల అభిప్రాయం. ప్రాతిపదిక సంవత్సరాలను మార్చినా, మరే జిమ్మిక్కు చేసినా ద్రవ్యోల్బణం తగ్గినట్టు చూపించవచ్చునేమో కానీ ఆహార ద్రవ్యోల్బణం సవాల్ అలాగే ఉంటుంది. నయా-ఉదారవాద విధానాలే అందుకు కారణం. ప్రభుత్వ ఖర్చు పెరిగితే ప్రజల ఉపాధి, ఆదాయాలు, సంక్షేమం మెరుగవుతాయి. ఆ ప్రభావం ద్రవ్యోల్బణాన్ని, ఆహార ద్రవ్యోల్బణం తగ్గించవచ్చునేమో కానీ నయా-ఉదారవాద విధానాలను విడనాడటం కాదు, వాటిని మరింత వేగంగా అమలు చేయసిద్ధమైంది కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం. కాబట్టి ప్రజలు ధరల పెరుగుదలను, ఆ విధానాలను వ్యతిరేకించడమే మార్గం.